# శుభోదయం!


ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి/హైదరాబాద్ , సంపుటి : 01, సంచిక : 193, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) సోమవారం - 23 - సెప్టెంబర్ - 2024


### హుస్సేన్ సాగర్ నుంచి ఖైరతాబాద్ గణపతి
## అవశేషాల తొలగింపు..

హైదరాబాద్: హుస్సేన్ సాగర్ నుంచి అవశేషాల తొలగింపులో భాగంగా మహా గణనాథుడి ఉక్కు మాతృకలను సిబ్బంది బయటకు వెలికితీశారు. నిన్న(శుక్రవారం) గణనాథుడి ఉక్కు మాతృకలను బయటకు తీశారు. ఈ నెల 17న హుస్సేన్ సాగర్ లో ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జన కార్యక్రమం జరిగిన సంగతి తెలిసిందే. 11 రోజుల పాటు లక్షలాది మందిని ఆశీర్వదించిన




### ఇండియా స్పేస్ స్టేషన్‌కు
## "భారతీయ అంతరిక్ష కేంద్రం"గా పేరు

భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని మొదట రోబోట్లు ఆపరేట్ చేస్తాయి.. ఆ తర్వాత..: ఇస్రో చీఫ్ సోమనాథ్





### ఆ మూడు కుటుంబాల పాలన
## అంతమే ఈ ఎన్నికలు

శ్రీనగర్: జమ్మూకశ్మీర్ ఎన్నికలపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలు రాహుల్ గాంధీ, మెహబూబా ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా అనే మూడు కుటుంబాల పాలనను అంతం చేయబోతున్నాయని పేర్కొన్నారు. ఈ మూడు కుటుంబాలే ఎన్నోఏళ్లుగా జమ్ముకశ్మీర్‌లో




### బాబూ.. నీ జీవితంలో ఆరోపణలే తప్ప
## నిరూపణలుండవు


తిరుమల వెయ్యికాళ్ల మండపం ఎందుకు కూల్చావు.
విజయవాడలో 50కు పైగా గుళ్ళు ఎందుకు కూల్చావు.
దుర్గమ్మ గుడిలో క్షుద్ర పూజలు ఎందుకు చేసావు.
బూట్లు వేసుకుని ఎందుకు పూజలు చేస్తావు.




ఢిల్లీ: చంద్రబాబు.. కలియుగంలో నీ అంత పాపం ఎవరూ చేసి ఉండరని మండిపడ్డారు వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి. అలాగే, చంద్రబాబు నిజంగా నిఖార్సయిన నాయకుడే అయితే తన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలన్నారు. ఈ క్రమంలో బాబుకు కొన్ని ప్రశ్నలు సంధించారు. ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా..'వైజాగ్ ఎంపీ భరత్, మంత్రి నారా లోకేష్.. తోడల్లుళ్లు కుమ్మక్కై రాజకీయ కక్షతో భీమిలిలో మా ప్రైవేట్ స్థలంలో ఈరోజు మళ్లీ రెండోసారి ప్రహరీ పగలగొట్టడం పిల్లచేష్టలుగా భావిస్తున్నా!. నారా చంద్రబాబు నాయుడు నివసిస్తున్న కృష్ణానది కరకట్టపై ఉన్న అక్రమ కొంపను ఆ చట్టం, ఆ నిబంధనల ప్రకారమే కూల్చమని పలుసార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది. బుద్ధిహీనత వల్ల మీరు అది చెయ్యలేరు.

### తప్పుచేసిన ఏ ఒక్కరినీ
# వదిలిపెట్టం





తిరుమల ఆలయం సెట్టింగ్ ను ఇంట్లో వేసుకున్న వారిని ఏమనాలి?
శ్రీవారి లడ్డూ తయారీకి రివర్స్ టెండర్లేంటి
శ్రీవారి లడ్డూ వివాదంపై చంద్రబాబు సీరియస్ వ్యాఖ్యలు
మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష
సమగ్ర నివేదిక ఇవ్వాలని టీటీడీ ఈవోకు ఆదేశం

అమరావతి: మీడియాతో చిట్ చాట్ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు తిరుమల లడ్డూ వ్యవహారంపై స్పందించారు. తిరుమల శ్రీవారికి నైవేద్యం పెట్టే పరమ పవిత్రమైన లడ్డూ తయారీకి రివర్స్ టెండర్లేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి జగన్ ఎలా సర్టిఫికెట్ ఇస్తారని చంద్రబాబు ప్రశ్నించారు. తిరుమల ఆలయం సెట్టింగ్ ను ఇంట్లో వేసుకున్న వారిని ఏమనాలి? అంటూ ఎత్తిపొడిచారు. ఆచారాలను,


మిగతా..2లో


### మా సీఎం పరదాలు కట్టుకు తిరిగే సీఎం కాదు : నారా లోకేష్



అమరావతి: రాష్ట్రంలో కన్సల్టెంట్ ఫోరమ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.. దీనిపై వారం రోజుల్లో జీఓ ఇస్తాం అని పేర్కొన్నారు మంత్రి నారా లోకేష్. ఎన్ని ప్రభుత్వాలు మారినా గవర్నెన్స్ అనేది మారకూడదు. వైసీపీ ప్రభుత్వ నిర్ణయంతో పిపిఎ ల విషయంలో దెబ్బతిన్నాం. అయితే ఇప్పుడు 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా ధ్యేయం అని లోకేష్ పేర్కొన్నారు. అలాగే ఏపీలో పెట్టుబడులు పెడితే ఇన్సెంటివ్స్ ఇస్తాం.. గతంలో పెట్టుబడి పెట్టిన వారికి కూడా ఇన్సెంటివ్స్ ఇస్తాం. ఒక యువ ఐఏఎస్ ను ఈడీబీ సీఈఓగా పెట్టాం అని లోకేష్ అన్నారు. అలాగే గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో తీవ్ర చర్చగా మారిన తిరుపతి అంశంపై స్పందించిన లోకేష్.. గత ప్రభుత్వం లాగా సీక్రెట్ జీఓ లు మేం ఇవ్వడం లేదు. మా సీఎం చంద్రబాబు పరదాలు కట్టుకు తిరిగే సీఎం కాదు అన్నారు. అలాగే నేను ఛాలెంజ్ చేసి తిరుపతిలో 24 గంటలు ఉన్నా.. కానీ ఎందుకు వచ్చి నన్ను ఛాలెంజ్ చేయలేదు అని లోకేష్ అన్నారు.

### ఏచూరి హుందాతనం భవిష్యత్ నాయకులకు ఒక పాఠం..




- కడదాకా కమ్యూనిస్టుగా బతికిన ఆదర్శ నేత సీతారాం ఏచూరి
- మా బంధం రక్తసంబంధంగానే ఉంటుంది..
- ఎప్పుడు ఏ కండువా మారుస్తారో తెలియని ఫిరాయింపుల కాలంలో కడదాకా కమ్యూనిస్టుగా బతికిన ఆదర్శ నేత ఏచూరి

# దేశ ఐక్యతను బీజేపీ దెబ్బ తీయాలని చూస్తోంది

- జమిలి ఎన్నికల ముసుగులో కొందరు దేశాన్ని కబలించాలనుకుంటున్నారు
- జమిలి ఎన్నికలపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- ఏచూరి చూపిన మార్గంలో జమిలి ఎన్నికలను అడ్డుకుంటాం.. పోరాడతాం
- జమిలి ఎన్నికలతో అధికారం కాపాడుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తోంది.



హైదరాబాద్: ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో సీపీఎం జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభలో ఆయన పాల్గొన్నారు. సీతారాం ఏచూరి పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. జమిలి ఎన్నికల ముసుగులో కొందరు దేశాన్ని కబలించాలనుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏచూరి లేకపోవడం తీరని లోటు. ఏచూరి చూపిన మార్గంలో జమిలి ఎన్నికలను అడ్డుకుంటాం.. పోరాడతాం అని అన్నారాయన.


మిగతా..2లో



### ఈనెల 28న రాష్ట్రానికి రాష్ట్రపతి.. అధికారులతో సీఎస్ సమీక్ష..



హైదరాబాద్: ఈ నెల 28న తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటించనున్నారు. ఈ సందర్భంగా అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సమీక్ష నిర్వహించారు. చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. రాష్ట్రపతి రాష్ట్రంలో ఒకరోజు పర్యటన సందర్భంగా ఉదయం నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవానికి హాజరవుతారని తెలిపారు. సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్‌ను రాష్ట్రపతి ప్రారంభిస్తారని తెలిపారు. శాఖల మధ్య సంపూర్ణ సమన్వయం ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రపతి నిలయంలో పాములు పట్టేవారిని నియమించాలని తెలిపారు. అలాగే రాష్ట్రపతి నిలయం పరిసర ప్రాంతాల్లో కోతుల బెడద, తేనెటీగలు వంటి వాటి నివారణకు ప్రత్యేక బృందాలను జీహెచ్ఎంసీ సమన్వయంతో నియమించాలని అటవీ శాఖను ఆదేశించారు. సందర్శనకు వెళ్లే అన్ని ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖకు సీఎస్ ఆదేశాలు జారీ చేశారు.

### ఢిల్లీకి కొత్త ముఖ్యమంత్రిగా
## 'అతిషి' ప్రమాణ స్వీకారం

కార్యకర్త నుంచి సీఎం పదవి వరకు.. ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి 'అతిషి' ప్రస్థానం..



న్యూఢిల్లీ : ఆప్ నాయకురాలు ఆతిశీ.. ఢిల్లీ ఎనిమిదో సీఎంగా శనివారం ప్రమాణస్వీకారం చేశారు. ఢిల్లీలోని రాజ్ నివాస్‌లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సెనా.. ఆతిశీ చేత ప్రమాణం చేయించారు. ఆతిశీతో పాటు గోపాల్ రాయ్, కైలాశ్ గెహ్లాట్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్, ముకేశ్ అహ్లావత్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇందులో ముకేశ్ అహ్లావత్ దళిత ఎమ్మెల్యే కాగా, తొలిసారి మంత్రిగా ప్రమాణం చేశారు. ఢిల్లీ మద్యం విధానం కేసులో అరెస్టయిన కేజ్రీవాల్ ఇటీవల బెయిల్‌పై విడుదలైన సందర్భంగా సీఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఢిల్లీ ప్రజలు తాను నిజాయితీపరుడినని


మిగతా..2లో


### తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై స్పందించిన రాహుల్ గాంధీ..



తిరుమల : తిరుమల శ్రీవారి మహాప్రసాదం లడ్డూ లో జంతువుల కొవ్వు కలిసిన కల్తీ నెయ్యి వాడినట్టు వచ్చిన ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందించారు. శ్రీవేంకటేశ్వర ఆలయంలో ప్రసాదం అపవిత్రమైందన్న వార్తలు కలకలం రేపుతున్నాయని ఎక్స్‌వేదిక ద్వారా ఆందోళన వ్యక్తం చేశారు. లార్డ్ బాలాజీ భారతదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది భక్తులకు ఆరాధ్యమైన దేవుడని అన్నారు. ఘటన జరుగడం ప్రతి భక్తుడిని కలవరపాటుకు గురి చేస్తుందని, ఈ వ్యవహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## తిరుమల లడ్డు వివాదం.. కీలక నిర్ణయం తీసుకున్న టీటీడీ

- తిరుపతి లడ్డు ప్రసాదం వివాదం ఎఫెక్ట్
- ప్రసాదం నాణ్యతపై రాజస్థాన్ ప్రభుత్వం ప్రత్యేక క్యాంపెయిన్
- రాష్ట్రంలోని ఆలయాల్లో ప్రసాదాన్ని పరీక్షించాలని రాజస్థాన్ నిర్ణయం
- ఎన్‌డీడీబీ సీఏఎల్ఎఫ్ ల్యాబ్‌లో ఇటీవల లడ్డు శాంపిల్స్ పరీక్ష
- డిసెంబర్ నాటికి తిరుమలలో ల్యాబ్ ఏర్పాటు




తిరుపతి: తిరుమల లడ్డూ వివాదం నేపథ్యంలో రాజస్థాన్ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలోని ఆలయాల్లో సమర్పించే భోగం, ప్రసాదం నాణ్యతను పరీక్షించాలని ఫుడ్ సేఫ్టీ విభాగం సిద్ధమైంది. ఈ నెల 23 నుంచి 26 వరకు రాష్ట్రంలోని అన్ని ఆలయాలను తనిఖీ చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రసాదం నమూనాలు


మిగతా..2లో

### హుస్సేన్ సాగర్ నుంచి ఖైరతాబాద్ గణపతి
## అవశేషాల తొలగింపు..

70 అడుగుల విఘ్నేశ్వరుడు మంగళవారం పూర్తిగా నిమజ్జనం అయ్యారు. మహా గణపతి శోభాయాత్ర ఈ నెల 17న ఉదయం 6.30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం వరకు ముగిసింది. మహాగణపతిని ట్రైలర్‌పైకి ఎక్కించేందుకు హైడ్రాలిక్ క్రేన్(టాయిజ్) క్రేన్‌ను ఉపయోగించారు. ఈ క్రేన్‌తో 142 అడుగుల జాక్‌ను 70 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని ఎత్తడానికి ఉపయోగించారు. కాగా, మహాగణపతి హుండీ ద్వారా రూ.75 లక్షల ఆదాయం సమకూరినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఖైరతాబాద్ వినాయకుడి ఉత్సవ మూర్తులను తీసే పనులు జరుగుతాయని క్రేన్ ఆపరేటర్ అన్వర్ పేర్కొన్నారు. నిమజ్జనం జన మూడురోజుల తర్వాత ఖైరతాబాద్ బడా గణేష్ ను క్రేన్ సహాయంతో బయటకు తీశారు. అనంతరం హుస్సేన్ సాగర్‌లో పేరుకు పోయిన మురికిని బయటకు తీసేందుకు సన్నాహాలు చేస్తున్నారు అధికారులు. నిమజ్జనం తరువాత మట్టి, చెత్త, పూలను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. తీసిన చెత్తను డంప్ లకు తీసుకుని వెళుతున్నారు. ఈ కార్యక్రమాన్ని సుమారు 20 మందికి పైగా ఈ ఉత్సవ తొలగించేందుకు ఉంటారు. రవి క్రేన్ నుంచి ఈ చెత్తను బయటకు తీస్తామని పేర్కొన్నారు. 2007 నుంచి ఈ రవి క్రేన్ ద్వారానే వినాయక నిమజ్జనానికి, ఆ తరువాత చెత్తను తీసేందుకు కూడా వాడతారని పేర్కొన్నారు.

## ఇండియా స్పేస్ స్టేషన్‌కు "భారతీయ అంతరిక్ష కేంద్రం"గా పేరు

ఢిల్లీ: భారత్ సొంతంగా నిర్మించనున్న అంతరిక్ష కేంద్రాన్ని మొదట రోబోట్లు ఆపరేట్ చేస్తాయని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. ఇండియా స్పేస్ స్టేషన్‌కు "భారతీయ అంతరిక్ష కేంద్రం"గా పేరు పెట్టనున్నారు. 2035 నాటికి దీన్ని ప్రారంభించాలని భారత్ భావిస్తోంది. కేంద్ర ప్రభుత్వం కూడా దీనిపై ఇటీవలే ప్రతిపాదనను ఆమోదించింది. ఇందుకు సంబంధించిన డిజైన్ మాడ్యూల్స్‌కు ఆమోద ముద్ర వేయించుకునేందుకు ప్రస్తుతం ఇస్రో ఎదురుచూస్తోంది. తమ వద్ద అందుబాటులో ఉన్న ప్రయోగ సామర్థ్యాలతో ఇస్రో అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. దీని గురించి సోమనాథ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని" మరింత రోబోటిక్‌గా ఉండేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. ఎందుకంటే, ప్రస్తుతం ఎంతో పని రోబోట్లే చేస్తున్నాయని చెప్పారు. మైక్రోగ్రావిటీలో ఉండే ప్రత్యేకమైన పర్యావరణంలో నిర్మించే అంతరిక్ష కేంద్రానికి ప్రయోగ పరికరాలను పంపించాల్సి ఉంటుందని తెలిపారు. మొదటి దశలో రోబోటిక్స్‌ను పంపుతామని, ఆ తర్వాత వ్యోమగాములతో సాధారణ మిషన్ ఉంటుందని చెప్పారు. మరోవైపు, 2028 నాటికి వీనస్ ఆర్బిటర్ మిషన్‌ను పూర్తి చేయాలని భారత్ భావిస్తోంది. ఇప్పటికే భారత మార్స్ ఆర్బిటర్ మిషన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. అయితే, శుక్రగ్రహం పరిస్థితులు భిన్నంగా ఉంటాయని సోమనాథ్ తెలిపారు అక్కడ ఇతర గ్రహాల కంటే వాతావరణ పీడనం అధికంగా ఉంటుందని అన్నారు. శుక్రుడి చుట్టూ చుట్టూ దట్టమైన మేఘాలు ఉంటాయని తెలిపారు. దీంతో కక్ష్య చుట్టూ ఉపగ్రహాన్ని పెట్టి అక్కడి వాతావరణ పరిస్థితులపై అధ్యయనం చేసి, గణాంకాలను రాబట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. కాగా, సునితా విలియమ్స్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి అక్కడే చిక్కుకుపోయిన అంశంపై సోమనాథ్ స్పందిస్తూ.. బోయింగ్ స్టార్‌లైనర్ వ్యవహారం భారత గగన్‌యాన్ ప్రణాళికలపై ఎలాంటి ప్రభావమూ చూపలేదని స్పష్టం చేశారు.

### ఆ మూడు కుటుంబాల పాలన
## అంతమే ఈ ఎన్నికలు

ప్రజాస్వామ్యాన్ని అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. 2014లో నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి రాకపోతే, జమ్మూకశ్మీర్‌లో ఎప్పటికీ పంచాయతీ లేదా బ్లాక్ స్థాయి ఎన్నికలు జరిగేవి కావని అన్నారు. ఈ మేరకు జమ్మూకశ్మీర్‌లోని మెంధార్‌లో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో శనివారం కేంద్రమంత్రి అమిత్‌షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ.. ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జమ్మూలో మూడు కుటుంబాలు (గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా)హింసను ప్రేరేపించాయని, కాబట్టి ఆ మూడు పార్టీల (కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ) వారసత్వ రాజకీయాలకు ముగింపు పలకాలని ప్రజలకు పిలుపునిచ్చారు. '1947 నుంచి పాకిస్థాన్‌తో జరిగిన ప్రతి యుద్ధంలోనూ జమ్ము సైనికులు భారత్‌కు రక్షణగా నిలిచారు. సరిహద్దుల్లో ధైర్యసాహసాలు ప్రదర్శించి బుల్లెట్లను ఎదుర్కొన్నారు. ప్రస్తుతం మోదీ ప్రభుత్వం జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని అంతం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం యువతకు రాళ్లు, తుపాకులు బదులు పెన్నులు, ల్యాప్‌టాప్‌లు ఇచ్చింది. ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత ఇక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ప్రజల భద్రత కోసం సరిహద్దుల్లో మరిన్ని బంకర్లను ఏర్పాటు చేస్తాం. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఓబీసీలు, వెనుకబడిన తరగతులు, గుజ్జర్ బకర్వాల్‌లు, పహారీలకు రిజర్వేషన్లు వచ్చాయి. ఆ బిల్లును నేను పార్లమెంటులో ప్రవేశపెట్టినప్పుడు ఫరూక్ అబ్దుల్లా పార్టీ దానిని వ్యతిరేకించి ఇక్కడి గుజ్జర్ సోదరులను రెచ్చగొట్టడం చేశారు. అప్పుడు రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చాను. గుజ్జర్-బకర్వాల్ సోదరుల రిజర్వేషన్లను తగ్గించకుండా కొండ ప్రాంత ప్రజలకు.. ఆ హామీని నెరవేర్చాం'అని పేర్కొన్నారు. కాగా జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత మొదటిసారిగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. సెప్టెంబరు 18న తొలివిడత పోలింగ్ నిర్వహించగా.. రెండో దశ సెప్టెంబరు 25న, చివరిదశ అక్టోబర్ 1న జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలను అక్టోబర్ 8న వెల్లడి కానున్నాయి.

### బాబూ.. నీ జీవితంలో ఆరోపణలే తప్ప
## నిరూపణలుండవు

నారా చంద్రబాబు నాయుడు నిఖార్సయిన నాయకుడైతే క్రింది ప్రశ్నలకు జవాబు ఇవ్వాలి!

తిరుమల వెయ్యికాళ్ల మండపం ఎందుకు కూల్చావు. విజయవాడలో 50కు పైగా గుళ్ళు ఎందుకు కూల్చావు. దుర్గమ్మ గుడిలో క్షుద్ర పూజలు ఎందుకు చేసావు.

బూట్లు వేసుకుని ఎందుకు పూజలు చేస్తావు. రాష్ట్రంలో విగ్రహాలు ధ్వంసం చేసి మాపై నిందలు ఎందుకు వేశావు. పవిత్రమైన ప్రసాదం లడ్డు మీద ఎందుకు విషప్రచారం చేసావు. నీలాంటి దుర్మార్గుడిని బహిష్కరిస్తే గానీ సమాజం బాగుపడదు. ప్రసాదం స్వీకరించే ప్రతి భక్తుడు నిన్ను ఛీ కొడుతున్నాడు. ప్రసాదంలో ఏ కల్తీ లేదు, కల్తీ అంతా నీ బుర్ర, మనసు నీ చరిత్ర, నీ మానసిక రుగ్మత. ఆరోపణలే తప్ప నీ జీవితం లో నిరూపణలు వుండవు. బట్ట కాల్చి ముఖానవేసి ప్రత్యర్థిని తుడుచుకో అంటావు. నీ అధికారం నీ డబ్బు సంపాదన కోసమే తప్ప ప్రజలకోసం మాత్రం కాదు. ఆ డబ్బుతో వ్యవస్థలను మానేజ్ చేస్తావు. విలువలకు ఎన్నడో వలువలు ఊడ్చిన నువ్వు ఒక మనిషివేనా! దేవదేవుడు నిన్ను ఎప్పటికి క్షమించడు. కలియుగంలో నీ అంత పాపం ఎవరూ చేసి ఉండరు. నీ ప్రవర్తనతో రావణాసురుడు, కంసుడు, కీచకుడు సిగ్గుపడేలా చేశావు. నీలాంటి వ్యక్తి పాలకుడు కావడం తెలుగు జాతి దురదృష్టం' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధే తమ లక్ష్యం





విజయవాడ: విజయవాడలో సీఐఐ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధే తమ లక్ష్యమని చెప్పారు. ఇందు కోసం భారత పరిశ్రమల సమాఖ్యతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అవకాశాలు ఉన్నాయన్నారు. వేగంగా అనుమతులు, యూనిట్ల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం సహకారం అందిస్తోందని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ఏపీలో నిరుద్యోగులకు మంత్రి నారా లోకేశ్ గుడ్ న్యూస్ చెప్పారు. రాబోయే ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇక నెల రోజుల్లో ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అలాగే పెట్టుబడుల కోసం మీ వద్దకే మేం వస్తామనీ.. నైపుణ్యం ఉన్న మానవ వనరులు కూడా ఏపీలో సిద్ధంగా ఉన్నట్లు సీఐఐ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ చెప్పారు. అయితే.. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రంలో శాశ్వతంగా ఎకో సిస్టం ఉండాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. అప్పుడే పెట్టుబడులు కూడా సుస్థిరంగా వస్తాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో సంప్రదాయేతర విద్యుత్ పీపీఏలు రద్దు అయ్యాయని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ఇది ఏపీకే కాదు యావత్ భారత దేశంపైనా ప్రభావం చూపిందని విమర్శించారు. పెట్టుబడులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసేందుకు తమ ప్రభుత్వం గట్టి ప్రయత్నం చేస్తోందన్నారు. సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పిస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు.

## పూరి జగన్నాథ్ రత్నభండార్‌లో రెండో సర్వే షురూ..



పూరి: ఒడిశాలోని పూరిలో ఉన్న జగన్నాథ ఆలయ రత్నభండార్ ను మళ్లీ తెరిచారు. రెండోసారి టెక్నికల్ సర్వే నిర్వహిస్తున్నారు. పురావాస్తు శాఖ ఆధ్వర్యంలో రత్నభండార్‌ను ఓపెన్ చేశారు. ఆలయంలో దర్శనాలు నిలిపివేసినట్లు శ్రీ జగన్నాథ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ పేర్కొన్నది. మూడు రోజులు పాటు రత్నభండార్‌లో ఉన్న సంపద కోసం అన్వేషించనున్నారు. సర్వే సమయంలో ఆలయ ప్రధాన గేట్లను మూసివేయనున్నట్లు ఎస్జేటీఏ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అరబింద పాండే తెలిపారు. భక్తులు సహకరించాలని ఆయన తన విజ్ఞాపనలో కోరారు. రత్నభండార్ ఇన్వెంటరీ కమిటీ ఛైర్మెన్ జస్టిస్ బిశ్వనాథ్ రథ్ కూడా సర్వేలో పాల్గొన్నారు. సెప్టెంబర్ 21, 22, 23 తేదీల్లో ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సర్వే జరుగుతుందని, ఒకవేళ రత్నభండార్‌లో ఏదైనా రహస్య చాంబర్ కానీ, టన్నెల్ కానీ ఉందో అన్న కోణంలో సర్వే జరగనున్నట్లు చెప్పారు. దీని కోసం అత్యాధునిక రేడార్‌ను కూడా తీసుకువచ్చారు. సెప్టెంబర్ 18వ తేదీన తొలి సర్వే జరిగింది. దాంట్లో 17 మంది సభ్యులు ఉన్న ఏఎస్ఐ బృందం.. ప్రాథమిక ఇన్‌స్పెక్షన్ చేపట్టింది. హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్, ఎన్జీఆర్ఐలకు చెందిన నిపుణులు ఆ బృందంలో ఉన్నారు.

# తప్పుచేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం



సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరుమలపై దృష్టి సారించామని... టీటీడీని ప్రక్షాళన చేయాలని కొత్త ఈవోకు చెప్పానని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక లడ్డూ నాణ్యత పెంచి, పలు కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టడం జరిగిందని చంద్రబాబు వివరించారు. లడ్డూ నాణ్యత పెంచడం కోసం నందిని సంస్థ నుంచి నెయ్యి కొనుగోలు చేశారని తెలిపారు. ప్రక్షాళన చేయమని చెప్పడం ఆలస్యం... అన్ని పనులు చకచకా చేసేశారని టీటీడీ ఈవో శ్యామలరావును అభినందించారు. ఇవన్నీ ఆయన ప్రతి రోజూ బయటికొచ్చి చెప్పుకోలేదని... ఈవోగా తన పని తాను చేసుకుంటూ పోయారని కితాబిచ్చారు. టీటీడీ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనేది చర్చిస్తున్నామని... జీయర్లు, కంచి పీఠాధిపతులు, సనాతన ధర్మ పండితులతో చర్చిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సంప్రోక్షణ తీరుతెన్నులు ఎలా ఉండాలో సలహాలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో నాణ్యత పరీక్షలు, సంప్రోక్షణ చేపట్టాలనుకుంటున్నామని... ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నామని వివరించారు.



### శ్రీవారి లడ్డూ వివాదంపై చంద్రబాబు సీరియస్ వ్యాఖ్యలు

తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూలో కల్తీపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలకు సంబంధించిన ఈ అంశం చాలా సున్నితమైందని చెబుతూ.. తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని తేల్చిచెప్పారు. వారు చరిత్రహీనులుగా మిగిలిపోయేలా శిక్షిస్తామని స్పష్టం చేశారు. ఈమేరకు మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష జరిపారు. లడ్డూ కల్తీ వ్యవహారంపై సాయంత్రంలోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని టీటీడీ ఈవోను సీఎం ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో టీటీడీలో లడ్డు తయారీ అపవిత్రంగా మారిందని, తయారీ పక్రియలో అపవిత్ర పదార్థాలు వాడిన అంశంపై తాము సీరియస్ గా విచారణ జరిపిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల ఆవేదనను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుందన్నారు. తిరుమల పవిత్రత కాపాడే విషయంలో ఆగమ, వైదిక, ధార్మిక పరిషత్ లతో చర్చించి అవసరమైన చర్యలు చేపడతామని భక్తులకు ఆయన హామీ ఇచ్చారు.



## దేశ ఐక్యతను బీజేపీ దెబ్బ తీయాలని చూస్తోంది

జమిలి ఎన్నికలతో అధికారం కాపాడుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. రాజ్యాంగ మార్పులు, సవరణల విషయంలో ఆ పార్టీ ఎలా వ్యవహరిస్తుందో చూస్తున్నాం. దేశ ఐక్యతను బీజేపీ దెబ్బ తీయాలని చూస్తోంది. దీనికి వ్యతిరేకంగా అందరూ పోరాడాలి" అని రేవంత్ పిలుపుచ్చారు. పేదల పక్షాన తమ సహచర మిత్రపక్షమైన కాంగ్రెస్ తను ఏచూరి విబేధించారు.. నేను పీసీసీ అధ్యక్షుడ్ని అయ్యాక రెండు సార్లు కలిశానని తెలిపారు. సీతారాం ఏచూరితో మాట్లాడితే జైపాల్ రెడ్డితో మాట్లాడినట్టు ఉండేదన్నారు. నమ్మిన సిద్ధాంతాల కోసం నిలబడే వారు చాలా అరుదని తెలిపారు. నేను ఈ దేశానికి అంకితం అని చాలా మంది ఉపన్యాసాల్లో చెబుతుంటారు కానీ ఆచరణలో కాదన్నారు. జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని కబళించాలి అనుకున్నప్పుడు.. సీతారాం ఏచూరి లేకపోవడం తీరని లోటన్నారు. ఏచూరి చూపిన మార్గంలో జమిలి ఎన్నికలను అడ్డుకుంటాం.. పోరాడుతాం.. అన్నారు. రాహుల్ గాంధీకి ఏచూరికి చాలా సన్నిహితంగా ఉంటారన్నారు. యుపీఏ-1,2 ఏర్పాటులో అనేక చట్టాలు తెచ్చినప్పుడు పేదలకు అనుకూలమైన నిర్ణయల్లో ఏచూరి పాత్ర గుర్తు చేసుకోవాలన్నారు. రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి రవణీత్ సింగ్ బిట్టు మాట్లాడిన మాటలపై మోడీ ఖండించలేదన్నారు. ప్రధాన ప్రతిపక్ష నేతపై అసభ్య భాష మాట్లాడిన మంత్రిపై చర్యలు తీసుకోకపోవడం ఫాసిస్ట్ విధానాలకు నిదర్శనం అని తెలిపారు. "దేశ రాజకీయాల్లో ప్రజాస్వామిక స్ఫూర్తికి సీతారాం ఏచూరి కృషి చేశారు. పేదల కోసం పాటు పడ్డారు. జీవితకాలం నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి ఉండే వ్యక్తులు అరుదు. రాహుల్‌గాంధీతో సీతారాం ఏచూరికి చాలా మంచి సంబంధాలు ఉన్నాయి. దశబ్దాలపాటు పేదల సమస్యలపై సీతారాం ఏచూరి కృషి చేశారు" అని రేవంత్ గుర్తు చేశారు. అంతకు ముందు.. సీతారాం ఏచూరి చిత్రపటానికి కేటీఆర్, తమ్మినేని నివాళులర్పించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రజల కోసం పనిచేసి సీతారాం ఏచూరి చిరస్థాయిగా నిలిచారు. ప్రస్తుతం నేతలు పదవుల చుట్టూ పరిభ్రమిస్తున్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరివరకు సీతారాం ఏచూరి నిలబడ్డారు అన్నారు.

### రేవంత్ రాకముందే కేటీఆర్ ఎగ్జిట్

ఒకేవేదికపై రేవంత్, కేటీఆర్ ఉంటారని తొలుత చర్చ నడిచింది. అయితే సభ ప్రారంభ సమయంలోనే కేటీఆర్ మాట్లాడి వెళ్లిపోయారు. కేటీఆర్ వెళ్లిపోయాకే సభకు సీఎం రేవంత్ రెడ్డి వచ్చారు. అంతకు ముందు.. కోదండరాం పక్కనే కూర్చున్న కేటీఆర్ మాట కూడా మాట్లడలేదు. కేటీఆర్ తన ప్రసంగం ముగిశాక.. అప్పుడు కోదండరాం పలకరించారు.

## తిరుమల లడ్డు వివాదం.. కీలక నిర్ణయం తీసుకున్న టీటీడీ

మొదటి పేజి తరువాయి




ప్రసాదం నమూనాలు సేకరించి పరీక్షలకు పంపనుంది. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ఇందుకోసం ప్రత్యేకంగా 'శుద్ధ్ ఆహార్, మలీవత్ పర్ వార్' అనే ప్రచారం ప్రారంభించింది. ఇందులో భాగంగా రోజూ ప్రసాదం తయారుచేసే పెద్దపెద్ద ఆలయాల్లోనూ విచారణ జరపనున్నట్టు ఆహార భద్రత విభాగాపు అదనపు కమిషనర్ పంకజ్ ఓర్ఝా తెలిపారు. ఇందులో భాగంగా ప్రసాదానికి ఉపయోగించే వివిధ పదార్థాల నాణ్యతను తనిఖీ చేస్తారు. రాష్ట్రంలో 54 ఆలయాలు ఇప్పటి వరకు భోగ్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నాయి. ప్రసాదం నాణ్యతను పరీక్షించడంతోపాటు పరిశుభ్రతను కూడా పరీక్షిస్తారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఓ బృందాన్ని ఏర్పాటు చేశారు.

తిరుమల లడ్డు వివాదం.. కీలక నిర్ణయం తీసుకున్న టీటీడీ

తిరుమల లడ్డు వివాదం నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. నెయ్యిని తమ వద్దే పరీక్షించేలా ప్రత్యేక ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. తాజా వివాదం నేపథ్యంలో ప్రముఖ సంస్థ సరఫరా చేసిన నెయ్యిని ఇటీవల నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు.. సెంటర్ ఫర్ అనలసిస్ అండ్ లెర్నింగ్ లైవ్ స్టాక్ అండ్ ఫుడ్ (ఎన్‌డీడీబీ సీఏఎల్ఎఫ్) ల్యాబ్‌కు పంపింది. ఈ సందర్భంగా వారితో ఒప్పందం చేసుకున్నట్టు తెలిసింది. నెయ్యిలో నాణ్యతను పరీక్షించే రూ. 75 లక్షల విలువైన పరికరాలు ఇచ్చేందుకు ఎన్‌డీడీబీ సిద్ధమైంది. వీటిని దిగుమతి చేసుకున్న అనంతరం టీటీడీ ఉద్యోగులకు శిక్షణ ఇస్తారు. ఈ ఏడాది డిసెంబర్‌లోపు తిరుమలలో ల్యాబ్ ఏర్పాటు చేసే అవకాశం ఉందని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. 2015-16లో తిరుమలలో ల్యాబ్ ఏర్పాటు చేసినప్పటికీ దానిని పట్టించుకునేవారు లేకపోవడంతో అది కాస్తా మరుగున పడింది. రిటైర్డ్ ఉద్యోగి ఒకరు నాణ్యత పరీక్షలు చేస్తున్నట్టు చెబుతున్నప్పటికీ దానిపై స్పష్టత లేదు. ఈ నేపథ్యంలోనే టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది.

## ఢిల్లీకి కొత్త ముఖ్యమంత్రిగా 'అతిషి' ప్రమాణ స్వీకారం

మొదటి పేజి తరువాయి

సర్టిఫికెట్ ఇచ్చేవరకూ సీఎం పదవిని చేపట్టబోనని ఆయన ప్రతినబూనారు. ఈ మేరకు కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేశారు. తన మంత్రివర్గ సహచరులతో కలిసి మంగళవారం మధ్యాహ్నం లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలుసుకున్న కేజ్రీవాల్ తన రాజీనామా పత్రాన్ని అందించారు. కేజ్రీవాల్ స్థానంలో ఢిల్లీ తదుపరి ముఖ్యమంత్రిగా ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు ఆతిశీని పార్టీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

మూడో మహిళా సీఎం

'ఢిల్లీ సీఎంగా అతిపెద్ద బాధ్యతను తనపై మోపిన 'గురువు' కేజ్రీవాల్‌కు ధన్యవాదాలు' అని ఆప్ నాయకురాలు ఆతిశీ పేర్కొన్నారు. కేజ్రీవాల్ మార్గదర్శకత్వంలో పనిచేస్తానని చెప్పారు. కాంగ్రెస్‌కు చెందిన షీలాదీక్షిత్, బీజేపీకి చెందిన సుష్మా స్వరాజ్ తరువాత ఢిల్లీకి మూడో మహిళా సీఎంగా ఆతిశీ బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుతం దేశంలో మమతా బెనర్జీ ఒక్కరే మహిళా సీఎం కాగా, రెండో సీఎంగా ఆతిశీ నిలవనున్నారు. ఢిల్లీ సీఎంగా బాధ్యతలు చేపట్టనున్న అతి పిన్న వయస్కురాలు (43)గా కూడా ఆతిశీ నిలవనున్నారు.

పంజాబీ రాజ్‌పుత్ కుటుంబం నుంచి అతిషి

పంజాబీ రాజ్‌పుత్ కుటుంబం నుంచి వచ్చిన అతిషి.. జూన్ 8, 1981న జన్మించారు. ఆమె తండ్రి విజయ్ సింగ్ ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. న్యూ ఢిల్లీలోని స్ప్రింగ్‌డేల్ స్కూల్ నుంచి పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత.. అతిషి సెయింట్ స్టీఫెన్ కళాశాల నుంచి పట్టభద్రురాలయ్యారు. ఆ తర్వాత ఆమె చెవెనింగ్ స్కాలర్‌షిప్‌పై పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయడానికి ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి వెళ్లారు. అతిషి ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి రోడ్స్ స్కాలర్‌గా విద్యా పరిశోధనలో రెండవ మాస్టర్స్ డిగ్రీని కూడా పొందారు.

సామాజిక కార్యకర్తగా ప్రస్థానం..

మాస్టర్స్ అనంతరం ఆమె సామాజిక సేవ వైపు మళ్లారు. మధ్యప్రదేశ్‌లోని ఒక చిన్న గ్రామంలో ఏడేళ్లు నివసించారు. ఈ కాలంలో ఆమె సేంద్రీయ వ్యవసాయం, ప్రగతిశీల విద్యా విధానంపై పనిచేశారు. వారణాసిలో సామాజిక కార్యకర్తగా కూడా చురుకుగా పనిచేశారు. ఆమె అనేక స్వచ్ఛంద సంస్థలతో కలిసి ముందుకు సాగారు. సామాజిక కార్యకర్తగా ఉన్నప్పుడు ఆమె అవినీతికి వ్యతిరేకంగా అన్నా హజారే యొక్క ఉద్యమంతో అనుబంధం పొందారు. పార్టీ ప్రారంభం నుంచి ఆమ్ ఆద్మీతో అనుబంధం కలిగి ఉన్నారు.

### ఆప్ లో ముఖ్యమైన బాధ్యతలు..

ఆమ్ ఆద్మీ పార్టీలో అతిషి చాలా ముఖ్యమైన బాధ్యతలు నిర్వహించారు. 2013లో ఎన్నికల రంగప్రవేశం చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ మొదటి మేనిఫెస్టోను తయారు చేసిన మ్యానిఫెస్టో ముసాయిదా కమిటీలో ఆమె సభ్యురాలిగా ఉన్నారు. పార్టీ ప్రారంభ రోజుల్లో పార్టీ విధానాలను రూపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధికార ప్రతినిధిగా కూడా అతిషి పార్టీని ప్రధాన వేదికలపై బలంగా సమర్థించారు. అతిషి జులై 2015 నుంచి ఏప్రిల్ 2018 వరకు విద్యా శాఖలో మనీష్ సిసోడియాకు సలహాదారుగా పనిచేశారు. ఆమె 2015 ఖాండ్వా జల సత్యాగ్రహంలో పాల్గొనడమే కాకుండా చట్టానికి వ్యతిరేకంగా పోరాడారు. 2020 గోవా ఎన్నికలలో.. ఆమ్ ఆద్మీ పార్టీ రెండు సీట్లు గెలుచుకోవడంలో ఆమె పాత్ర కీలకం. అప్పుడు ఆమె రాష్ట్ర ఇన్‌ఛార్జి బాధ్యతలో కొనసాగారు.

### 2020లో తొలిసారి ఎమ్మెల్యే..

అతిషి రాజకీయాల్లోకి వచ్చిన చాలా ఏళ్లకు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆమె 2020లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2020 ఢిల్లీ ఎన్నికల్లో కల్కాజీ అసెంబ్లీ స్థానం నుంచి గెలుపొందిన అతిషి అసెంబ్లీకి చేరుకున్నారు. 2023లో..ఆమెకి మొదటిసారిగా కేజ్రీవాల్ క్యాబినెట్‌లో స్థానం లభించింది. మనీష్ సిసోడియాతో సలహాదారుగా పనిచేసిన విద్యా శాఖ బాధ్యతలను కూడా ఆమెకు అప్పగించారు. దాదాపు నెల రోజుల క్రితం..కేజ్రీవాల్ జైలులో ఉన్నప్పుడు స్వాతంత్ర్య దినోత్సవం నాడు అతిషి జెండా ఎగురవేయాలని మాజీ సీఎం అరవింద్ ప్రతిపాదించారు. అయితే.. ఆమె ఈ బాధ్యతను కైలాష్ గెహ్లాట్‌కు అప్పగించారు.

### కేజ్రీవాల్ క్యాబినెట్‌లో ముఖ్య స్థానం..

కేజ్రీవాల్ కేబినెట్‌లో అత్యంత ప్రభావంతమైన మంత్రిగా అతిషి ఉన్నారు. మార్చి 9, 2023న ఢిల్లీ ప్రభుత్వ మంత్రిగా ప్రమాణం చేసిన అతిషికి విద్య, పబ్లిక్ వర్క్స్, రెవెన్యూ, వాటర్, ఫైనాన్స్, ప్లానింగ్ వంటి భారీ శాఖలను సీఎం కేజ్రీవాల్ అప్పగించారు. తొలిసారి మంత్రిగా ప నిచేసిన 18నెలల త ర్వాత ఇప్పుడు ఢిల్లీ సీఎం కాబోతున్నారు అతిషి..

## ఏచూరి హుందాతనం భవిష్యత్ నాయకులకు ఒక పాఠం..

హైదరాబాద్ : పదవుల చుట్టూ పరిభ్రమించే ఈనాటి రాజకీయాల్లో స్థిరంగా, సిద్ధాంతం కోసం నిలబడ్డ నాయకుడు సీతారాం ఏచూరి అని బీఆర్ఎస్ వర్కింగ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఎప్పుడు ఏ కండువా మారుస్తారో తెలియని ఫిరాయింపుల కాలంలో కడదాకా కమ్యూనిస్టుగా బతికిన ఆదర్శ నేత ఏచూరి మాత్రమే అని కేటీఆర్ పేర్కొన్నారు. రవీంద్ర భారతిలో నిర్వహించిన సీతారాం ఏచూరి సంస్మరణ సభలో కేటీఆర్ పాల్గొని.. కామ్రేడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం సీతారాం ఏచూరిని ఉద్దేశించి కేటీఆర్ ప్రసంగించారు. ఓట్ల రాజకీయం వేరు.. ప్రజల రాజకీయం వేరు. మేం ఓట్ల రాజకీయంలో వెనుకబడ్డ ప్రజల కోసం పోరాటంలో మాత్రం ముందున్నాం.. ప్రజల మనసుల్లో ఉన్నామని ఏచూరి చెప్పిన మాట గుర్తుంది. నాయకులుగా, పాలకులుగా ఉండి పోరాడాలంటే తెలియని వారు ఎందరో ఉండొచ్చు. ప్రజలను ఓటు బ్యాంకుగా చూసేవారు మరెందరో ఉన్నారు. కానీ ఉన్నత చదువులు చదువుకున్న ఓ కుటుంబంలో పుట్టి అణగారిన వర్గాల కోసం ప్రశ్నించే గొంతుకగా ఎదిగిన గొప్ప వ్యక్తిత్వం ఏచూరిది. అది చాలా గొప్ప విషయం. పోరాటాల నుంచి వచ్చిన నాయకులకు ప్రజల కష్టం, నష్టం తెలుస్తుందంటారు.. అలాంటి వారిలో ఏచూరి ఒక్కరే అని బలంగా నమ్ముతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

ఏచూరి హుందాతనం భవిష్యత్ నాయకులకు ఒక పాఠం..

తిట్లు, బూతులు, రోతమాటలతో రాజకీయంగా చలామణి



అవుతున్న ఈ రోజుల్లో ఏచూరి హుందాతనం భవిష్యత్ నాయకులకు ఒక పాఠం అని చెప్పక తప్పదని కేటీఆర్ తెలిపారు. ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో జైలు జీవితం తర్వాత భారతదేశంలో ఆనాడు అత్యున్నత స్థానంలో ఉన్న ఇందిరా గాంధీ ముందు నిలబడి.. ఒక సామాన్య విద్యార్థి నాయకుడిగా, ఒక్క మాట కూడా తొణకకుండా మీరు రాజీనామా చేయండని మాట్లాడాలంటే ఎంత గుండె ధైర్యం కావాలో ఆలోచించండి. రాజ్యాంగాన్ని రాజకీయం కోసం అపహాస్యం చేస్తున్న ఈ రోజుల్లో రాజ్యాంగాన్ని త్రికరణ శుద్ధితో నమ్మిన వ్యక్తి సీతారాం ఏచూరి. ప్రశ్నించడమే ప్రజాస్వామ్యం అని గుండెల నిండా నమ్మిన వ్యక్తి సీతారాం ఏచూరి. పదవులతోనే కీర్తి వస్తుందని అనుకునే వారు కొందరు ఉంటారు. కానీ పదవులు లేకున్నా ఐడియాలజీ, ప్రజా సమస్యల పట్ల అవగాహన, పని చేయాలన్న తపన, నిత్యం ప్రజా సంక్షేమం కోసం పని చేసే ఆలోచన, నిత్యం కొత్తది నేర్చుకోవాలనే అభిలాష, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా చిరంజీవిగా నిలబడేలా చేస్తుందనడానికి ఏచూరి జీవితం ఒక ఉదాహరణగా నేను భావిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

మా బంధం రక్తసంబంధంగానే ఉంటుంది..

మా పార్టీలు, సిద్ధాంతాలు వేరు కావచ్చు. మీరు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భిన్నాభిప్రాయాన్ని ప్రకటించొచ్చు. వారితో నాకు పరిచయం తక్కువే కావొచ్చు. కానీ ఉద్యమాల నుంచి వచ్చిన బిడ్డలుగా మా బంధం రక్తసంబంధంగానే ఉంటుంది. ఆ భావన మాలో బలంగా ఉంటుంది. బతికున్నంత వరకు ప్రజల కోసమే బతకడం కాదు.. చనిపోయాక కూడా తన దేహాన్ని భవిష్యత్‌లో ఈ దేశ ప్రజానీకానికి వైద్యం అందించే డాక్టర్లకు ఉపయోగపడాలనే ఏచూరి ఆశయం చాలా గొప్పది. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డప్పుడు.. మౌనం అనేది చాలా ప్రమాదకరమని ఏచూరి చెప్పారు. అందుకే ఆయన స్ఫూర్తితో రాజ్యాంగం అపహాస్యం అయిన ప్రతిసారి ప్రశ్నిస్తూనే ఉందాం. ప్రజా హక్కుల కోసం చేతనైనంత వరకు పోరాటం చేద్దాం. ప్రశ్నించే గొంతుకలకు అండగా నిలబడుదాం.. అదే మనందరం ఏచూరికి మనస్ఫూర్తిగా ఇవ్వగలిగే నివాళి అని భావిస్తున్నాను. నమ్మిన సిద్ధాంతం కోసం ఆఖరి వరకు కట్టుబడి పోరాడిన సీతారాం ఏచూరి జీవితం మా లాంటి కొత్త తరం నాయకులకు కూడా ఆదర్శం అని కేటీఆర్ తెలిపారు.

# ఎస్సై కిషోర్ బాబును సన్మానించిన టిడిపి యువ నాయకులు...

## పందిటి హరీష్, ఏల్చూరి బాలకొండలరావు





ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన టి కిషోర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పామూరు ఆర్యవైశ్య ప్రముఖులు టిడిపి నాయకులు పందిటి హరీష్, వేల్చూరి బాలకొండలరావ్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామూరు మండలంలో శాంతి భద్రతల విషయంలో, చట్ట వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొనే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏల్చూరి బాలకొండలరావ్, మొగుళ్ళూరి మధు, సోమిశెట్టి శ్రీను, స్వామి శెట్టి లక్ష్మీనారాయణ, పెరుమాళ్ళ వంశీ, పబ్బతి నారాయణ, మంచి కంటే హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

## ఎంవిఎస్ పార్వతి (సెక్టార్ సూపర్వైజర్ )



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం అని అంగన్వాడీ సెక్టార్ సూపర్వైజర్ ఎంవీఎస్ పార్వతి అన్నారు.ఆమె అధ్యక్షతన మండలంలోని చింతలపాలెం అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ ముఖ్యంగా రాగులు,సొజ్జలు,గోధుమలు,జొన్నలు,చిరుధాన్యాలు అవి తింటే ఆరోగ్యం గా




ఉంటారని ప్రతిఒక్కరూ వీటిని తప్పకుండా తినాలన్నారు. గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టపోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని అన్నారు. బాలింతలు సైతం సమతులిత పౌష్టికాహారం తీసుకోవడం వాళ్ళ చంటి బిడ్డలకు తల్లి పాలు సమృద్ధిగా అందుతాయన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకొని లబ్ధిదారులు రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ గా మార్చాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పౌష్టికాహారమును చిన్నారులతోపాటు గర్భిణీ, బాలింతలు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 9 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అంగన్వాడీ తెరిసి ఉండాలని, లబ్ధిదారులకు పౌష్టికాహారం అందించాలని కోరారు. అనంతరం ర్యాలీ, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించినారు.ఈ కార్యక్రమములో బసవమ్మ, చంద్రకళ, రత్తమ్మ, గర్భిణీలు బాలింతలు, పిల్లలు, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## కోదండపాణి (ఎస్ ఎస్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్), యారవ శ్రీనివాసులు (ఏఎంసీ చైర్మన్ కనిగిరి)




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): రక్తదానం చేయడం చల్ల ఎంతో మంది జీవితాలను కాపాడినవారిమవుతామని ఎస్ఎస్ఆర్ పౌండేషన్ చైర్మన్ కోదండపాణి, కనిగిరి ఐఎంసి చైర్మన్ యారవ శ్రీనివాసులు, పాబోలు ఏజెన్సీస్ అధినేత పాబోలు శివ లు అన్నారు. నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎస్ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కావలిరెడ్ క్రాస్ సంస్థ సహకారంతో ఈ రక్తదాన శిబి దాన్ని నిర్వహించామని కోదండపాణి తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో 50 మంది యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేసి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. పిలవకుండానే యువత పాల్గొని రక్తదానం చేయడం చాలా ఆనందదాయకమని ఆయన అన్నాడు. అదేవిధంగా గ్రామంలో ఎస్ఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న కోదండపాణి ని గ్రామస్తులు, యువత అభినందిస్తున్నారు. రాబోయే రోజుల్లో సంస్థద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతూ ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా



నిలవాలని గ్రామస్తులు కోరాడు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేస్తున్న యువతసెక్రటరీ సాయి తేజ , వైస్ ఛైర్మన్ అబ్దుల్ జాయింట్ సెక్రటరీ సలీం ఖాదర్ ట్రెజరర్ అజీజ్, ఫౌండేషన్ సభ్యులు శివ, రెడ్ క్రాస్ సంస్థ సిబ్బంది పద్మావతి, యువత, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో శాంతిభద్రతలకు ప్రాధాన్యం

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): కందుకూరు నియోజకవర్గంలో శాంతి భద్రతలకు ప్రాధాన్యత కల్పిస్తామని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గారు అన్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారి సూచన మేరకు కందుకూరు పెద్ద బజారు నందు ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కళ్యాణం మండపం నందు ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా శనివారం రాత్రి కందుకూరు పోలీస్ వారు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఊరుకునే ప్రసక్తి లేదని అన్నారు. ఎన్నికల ముందు తాను హామీ ఇచ్చిన ప్రకారం పట్టణంలో ఆర్యవైశ్య సోదరులు ప్రశాంత వాతావరణంలో వ్యాపారం చేసుకునేందుకు అన్ని విధాలా తాను అండగా ఉంటానని అన్నారు. ఆర్యవైశ్యుల్లో తన మిత్రులు, తన ఆతులు ఎంతోమంది ఉన్నారని అన్నారు. ఏ ఆర్యవైశ్యునికి కష్టం వచ్చినా అది తన కష్టంలా భావించి వెంటనే దాని పరిష్కార మార్గానికి కృషి చేస్తానని అన్నారు.కందుకూరు పట్టణంలో ఎటువంటి దొంగతనం జరిగిన వెంటనే దానిని గుర్తించేందుకు అన్నిచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సీసీ కెమెరాలకు ప్రతి ఒక్కళు ్ళ సహాయ సహకారాలు అందించాలని కోరారు. గాయత్రి జ్యువెలరీలో జరిగిన దొంగతనం కేసులో కష్టపడి దొంగలను పట్టుకున్న కందుకూరు సిఐ వెంకటేశ్వరరావును వారి సిబ్బందిని అభినందించారు. కందుకూరు సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యాపారం చేసుకునే ప్రతి ఒక్క వ్యాపారస్తుడు, పట్టణంలో నివసించే ప్రతి ఒక్కళ్ళు తమ విలువైన వస్తువులను భద్రపరుచుకునే విషయంలో జాగ్రత్తలు వహించాలని కోరారు. సీసీ కెమెరాలు ఉండటంవలనే గాయత్రీ జ్యువెలర్స్ లో దొంగతనం చేసిన దొంగ దొరికాడని అన్నారు. కావున ప్రతి షాపులో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్య ప్రతి ఒక్కళ్ళు బాధ్యతాయుతంగా తమ వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని కోరారు. ఒక శాసనసభ్యులు ఇలా సమావేశాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు. పట్టణ ఎస్ఐ సాంబశివయ్య మాట్లాడుతూ పట్టణంలో ప్రజలందరూ శాంతి భద్రతల విషయంలోనూ, ట్రాఫిక్ విషయంలోనూ పోలీసు వారికి సహకరించాలని కోరారు. వి.పి.జి జ్యువెలర్స్ యజమాని వేముల సుకుమార్ గుప్తా సీసీ కెమెరాలు కోసం 50 వేల రూపాయల అందిస్తానని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం సభకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి గుడ్డ సంచులను పంపిణీ చేశారు. అంతకుముందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు సభా నిర్వాహకులు, ది బులియన్ మర్చంట్ అసోసియేషన్ వారు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు మురారిశెట్టి సుధీర్ కుమార్, కొత్తూరి సుధాకర్ రావు, కోటా కిషోర్, చక్కావెంకట కేశవరావు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రెసిడెంట్ కోట నరసింహం, ది బులియన్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, సెక్రెటరీ తుమ్మపూడి సురేష్, రామాలయం ప్రెసిడెంట్ మురారి శెట్టి వెంకట సుబ్బారావు, వినాయక స్వామి ఆలయ ప్రెసిడెంట్ బొగ్గవరపు సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ చీదెండ్ల పిచ్చయ్య తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా చెట్ల నరికివేత.. పర్యావరణానికి పాతర

## - వివాదాస్పదంగా

## ప్రధాన రహదారి చెంత చెట్ల నరికివేత



రెంటచింతల(శుభోదయం న్యూస్): మానవ మనుగడకు అత్యంత ఆవశ్యకాల్లో చెట్లు అగ్రస్థానం ఆక్రమిస్తాయి. అటువంటి ప్రాణప్రదమైన వృక్షజాతిని యథేచ్ఛగా నరికి వేస్తూ.. చేజేతులా నాశనం అవుతున్న మనిషి జీవితం స్వయంకృతాపరాధానికి సజీవ ఉదాహరణ రెంటచింతలలో ఆదివారం చెట్ల నరికివేత. మానవ మనుగడ, సర్వ జీవుల సుఖ జీవనానికి వృక్ష సంపదను రక్షించాలని వేదాలు, పురాణాలు ఘోషిస్తున్నాయి. ప్రకృతిని పచ్చగా, ఆహ్లాదకరంగా, ఆరోగ్యకర వాతావరణం గా మార్చే శక్తి ఒక్క వృక్షాలకే ఉంది.తొలుత మొక్కలుగా ఉన్నా పిదప వృక్షాలుగా రూపాంతరం చెంది మనకు, పశుపక్షాదులకు ప్రాణవాయువు అందిస్తూ త్యాగానికి మరోపేరుగా చెట్లు అలరారుతున్నాయి.అవి అలసిన మనసుకు చల్లని నీడనిచ్చి చక్కని ప్రశాంతతను కలిగిస్తాయి. పర్యావరణ పరిరక్షణకు అంగరక్షకులుగా వ్యవహరిస్తాయి. విద్యుత్



శాఖ మరమ్మత్తుల, నిర్వహణ పనుల్లో భాగంగా గత రెండు రోజులుగా రెంటచింతలలో విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల నరికివేత కార్యక్రమం కొనసాగింది. అయితే విద్యుత్ వైర్లకు తగిలిన కొమ్మలను నరకటం పరిపాటే గాని, అవసరం లేకున్నా చెట్టు మొదలుకంటా నరికివేత కార్యక్రమం ఆదివారం చోటు చేసుకోవటం వివాదాస్పదంగా మారింది. కొన్ని చెట్లను కొమ్మల వరకే నరకగా, ఎక్కువగా చెట్టు సగభాగాన్ని, మొదలు వరకు మిషన్ తో కోశారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే క్రమంలో ఈ తరహా చర్యలు తప్పనిసరి అయినప్పటికీ అవసరం లేకుండా, మళ్లీ ట్రిమ్మింగ్ చేసే పనిలేకుండా ఒకేసారి చెట్లను నరికి వేయటాన్ని తప్పుబడుతున్నారు. రెంటచింతల ప్రధాన రహదారిపై ఉన్న చెట్లు అనాదికాలంగా ప్రయాణికులు, పాదాచారులు, బాటసారులు సేద తీరేందుకు వరప్రసాదంగా ఉన్నాయి. ఆదివారం చెట్ల నరికివేత ట్రాన్స్కో ఆధ్వర్యంలో జరగలేదని ఏఈ మస్తాన్ వలి స్పష్టంగా పేర్కొన్నా విద్యుత్ లైన్ల మరమ్మత్తుల సాకుతో కొందరు వ్యక్తులు చెట్ల నరికివేతను దగ్గరుండి పర్యవేక్షించడం వివాదాస్పదమైంది. చెట్ల నరికివేత పై ఆగ్రహించిన సిపిఐ మండల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు వారితో వాగ్వాదానికి దిగారు. చెట్ల నరికివేతతో చెట్ల కింద బతుకు బండి పెట్టుకుని జీవనం సాగిస్తున్న చిన్న వ్యాపారుల జీవనోపాధి దెబ్బతింటుందని, పాదాచారులకు నిలువ నీడ లేక దుర్భరమవుతుందని ఇది దుర్మార్గమని వాదనకు దిగారు. పచ్చని చెట్లను కొట్టివేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకై కోట్ల రూపాయలు వెచ్చించి మొక్కలు నాటేందుకు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం.. అవి ఎదిగిన తర్వాత మళ్లీ వాటిని నరికి వేస్తున్న నేపథ్యంలో పర్యావరణానికి నష్టం కలగజేస్తున్న కారకులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. పచ్చదనం పెంచాలని ప్రభుత్వాలు వివిధ పథకాలు అమలు చేస్తున్నా ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లోపంతో పెరిగిన చెట్లను నరుకుతుండటం పలు విమర్శలకు తావిస్తోంది. ఒకవైపు ప్రభుత్వం మొక్కలు నాటి పచ్చదనం పెంపొందిస్తుంటే మరోవైపు కొందరు వ్యక్తులు చిన్నపాటి సంఘటనలను సాకుగా చూపి ప్రధాన రహదారిని ఎడారిగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వృక్షో రక్షతి రక్షితః అన్న వేద సూక్తి గొప్పతనాన్ని అర్థం చేసుకొని ప్రకృతి రక్షణకు పూనుకోవాలని ఈ సందర్భంగా పర్యావరణహితులు సెలవిస్తున్నారు.

# ఎస్సై కిషోర్ బాబును సన్మానించిన టిడిపి మహిళా నేతలు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన టి కిషోర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి మహిళ నేతలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పామూరు మండలంలో శాంతి భద్రతల విషయంలో, చట్ట వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొనే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి రమాదేవి, షేక్ నూర్జహాన్, జగదాభి రమణమ్మ, ఎన్ సాంబయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

## మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ



విజయవాడ (శుభోదయం న్యూస్ )వెస్ట్ రిపోర్టర్ : కూటమి ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం రాజరాజేశ్వరి పేటలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో షేక్ బాజీ పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ వందరోజుల పాలనలో జరిగిన సంక్షేమాన్ని స్థానిక ప్రజలకు వివరించారు. గత వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని, సంక్షేమాన్ని, విస్మరించిందన్నారు. కూటమి ప్రభుత్వంలో పెన్షన్ల పెంపు, మెగా డి ఎస్ సి నియామక చర్యలు, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీ ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమాలను రూపొందించే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందన్నారు. వరద విపత్తు సమయంలో కూటమి ఆధ్వర్యంలో పశ్చిమ శాసనసభ్యులు సుజన చౌదరి బాధితులకు వేగవంతంగా తమ సేవలను అందించారన్నారు ప్రధాని మోదీ నాయకత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలతో స్నేహపూర్వక వాతావరణం లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పయనిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో కూటమినేతలు ముద్రబోయిన దేవకి, వసుంధర, నజియా, మల్లెపు విజయలక్ష్మి, నున్నా కృష్ణ, ఆది, రౌతు వాసు, లింగం శివప్రసాద్, సచివాలయ స్పెషల్ ఆఫీసర్ ఆషా, ప్లానింగ్ సెక్రెటరీ సుధీర్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షోభంలోనూ సంక్షేమం

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం

## మాజీ శాసనసభ్యులు జలీల్ ఖాన్



విజయవాడ (శుభోదయం న్యూస్ )పశ్చిమ రిపోర్టర్ : కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని టిడిపి మాజీ శాసనసభ్యులు జలీల్ ఖాన్ అన్నారు. రాష్ట్రంలో టిడిపి ఆధ్వర్యంలోని జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా విజయవాడ రాజరాజేశ్వరి పేటలో ఆదివారం పర్యటించారు. ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి వందరోజుల పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షోభంలోనూ సంక్షేమం అందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవంతమయ్యారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విమర్శలు మానుకొని ప్రజలకు సేవ చేయాలన్నారు. వరదల సమయంలో వైసీపీ నాయకులు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను సరిదిద్దుతూ ముందుకెళ్తున్నామన్నారు.వరద విపత్తు సమయంలో కూటమి నేతలు మాత్రమే బాధితులకు అండగా నిలబడ్డారన్నారు. పశ్చిమ శాసనసభ్యులు సుజన చౌదరి బాధితులకు నిరంతరం అందుబాటులో ఉంటూ చేసిన సేవలు వెలకట్ట లేనివని కొనియాడారు.వంద రోజులు పూర్తి చేసుకున్నప్పటికీ పాలనలో వెయ్యి రోజులు ముందడుగు వేసామన్నారు.పవన్ కళ్యాణ్ ఫ్యాక్టర్, బిజెపి పై సానుకూలత, చంద్రబాబుపై ప్రజల్లో నమ్మకం ఏర్పడడంతో కూటమి ప్రభుత్వానికి ప్రజలు అనూహ్యమైన విజయాన్ని ఇచ్చారన్నారు. రాజధాని అమరావతి మొదలు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని జలీల్ ఖాన్ తెలిపారు. కార్యక్రమంలో కూటమి నేతలు నున్నా కృష్ణ, రౌతు వాసు, ఆది, పులి చేరి రమేష్, వాసు, గాయత్రి ,వసుంధర, నజియా , మల్లెపు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## హాకీ క్రీడకు వ్యాయామ ఉపాధ్యాయులు సుందరరామిరెడ్డి చేసిన సేవలు ఎనలేనివి

### ఆంధ్రప్రదేశ్ హాకీ ఫెడరేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం నిరంజన్ రెడ్డి



చీరాల, (శుభోదయం న్యూస్):హాకీ క్రీడకు వ్యాయామ ఉపాధ్యాయులు సుందరరామిరెడ్డి చేసిన సేవలు ఎనలేనివి అని ఆంధ్రప్రదేశ్ హాకీ ఫెడరేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గోలి సదాశివరావు కళ్యాణమంటపంలో ఇటీవల పదవీ విరమణ చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు



ఆళ్ల సుందర రామిరెడ్డి సన్మాన సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ పూర్వపు ప్రకాశం జిల్లాలో హాకీ క్రీడలో జాతీయస్థాయి క్రీడాకారులను తయారు చేసిన ఘనత సుందరరామిరెడ్డికి ఉందన్నారు వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు వై. శీనయ్య మాట్లాడుతూ వేసవి హాకీ శిక్షణా శిబిరాలు నిర్వహించడంలో గణనీయమన్నారు. 34 సంవత్సరాలుగా వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేసి చీరాల ప్రాంతంలో మంచి పేరు పొందారని అన్నారు సుందరరామిరెడ్డి, పద్మావతి దంపతులని ని వ్యాయామ ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు వివిధ పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సుందర రామిరెడ్డి శిష్యులు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు, వెంకటేశ్వరరావు, కృష్ణమోహన్, కుర్రా రామారావు వెలుగొండ రెడ్డి,వీరాంజనేయులు ఏడుకొండలు,పవని భాను చంద్ర మూర్తి, ప్రకాష్,ధన,గోల్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు ఊర చెరువును ఆధునికరించాలి : సిపిఎం



ఒంగోలు, (శుభోదయం న్యూస్ ): ఒంగోలు నగరంలోని ఊర చెరువును సిపిఎం బండ్ల మిట్ట శాఖ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సిపిఎం నగర కార్యదర్శి జీ రమేష్ సిపిఎం నాయకులు నరసింహారావు మారెళ్ళ సుబ్బారావు మాజీ కౌన్సిలర్ కే. విశ్వ సేన్ . టీ భక్తసింగ్ రాజు పర్యటించారు ఈ సందర్భంగా అక్కడ అశుభ్రంగా మురికి చెత్త డంపు చేయడాన్ని వారు నిరసన తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఒంగోలు ఊర చెరువులో చెత్త మురికినే డంపు చేస్తున్నారు దీనివలన చుట్టుపక్కల ప్రజలకు దుర్గంధం వ్యాపించి మార్కెట్ కు వచ్చే ప్రజలు చుట్టుపక్కల కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు దీని నివారణ కోసం ఊర చెరువును అభివృద్ధి చేయాలని, మంచినీటి చెరువు గా మార్చాలని కోరారు చెరువు చుట్టూ 7 ఎకరాల్లో వాకింగ్ ట్రాక్ పిల్లల పార్కు ఏర్పాటు చేయాలని కోరారు. దీని వలన చుట్టుపక్కల ప్రాంతాలలో భూగర్భ జలాలు తిరిగి ఓ రోజు చుట్టూ ఉన్న కాలనీవాసులకు భవిష్యత్తులో నీటి సమస్య లేకుండా ఉంటుందని అన్నారు కావున ఊర చెరువు అభివృద్ధికి ప్రభుత్వం ఒంగోలు నగరపాలక సంస్థ పాలకవర్గం కలిసి కృషి చేయాలి అన్నారు చెరువు ఆక్రమణ గురికాకుండా కాపాడాలని ప్రవేటి వ్యక్తులు కుకట్టబెట్టకుండా చూడాలని కోరారు హైదరాబాదులోని హైడ్రా తరహాలో వ్యవస్థను ఏర్పాటు చేసి చెరువులు కుంటలు భూములను కాపాడాలని కోరారు ఈ సమస్యపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

## ఏడుకొండల వాడితో ఆటలు వద్దు

### భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దు

### కొండిశెట్టి రమణయ్య, ఉప్పలపాటి హరిబాబు,పందిటి హరీష్



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి మహాప్రసాదం లడ్డులో కల్తీ నెయ్యి కలిపి యావత్తు భారతదేశంలో ఉన్న ఏడుకొండల స్వామి భక్తుల మనోభావాలను, లడ్డు విశిష్టతను దిగజార్చిన వైసిపి పాలకుల చర్యలను ఖండిస్తున్నట్లు బిజెపి కనిగిరి నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి రమణయ్య, టిడిపి ఫోర్ మెన్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి హరిబాబు, ఆర్యవైశ్య ప్రముఖులు టిడిపి యువ నాయకులు పందిటి హరీష్ లు అన్నారు. ఆదివారం లడ్డు నాణ్యత పై , కల్తీ నెయ్యి పై నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద నుంచి మమ్మీ డాడీ సెంటర్ వరకు పలువురు పట్టణ ప్రముఖులతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్తీ నెయ్యి వాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆలయ పవిత్రను కాపాడాలని, హిందూ సనాతన ధర్మాన్ని కాపాడాలని, హిందూ దేవాలయాలలో అన్యమతస్తులను తొలగించాలని, తిరుమలలో





దళారీ వ్యవస్థను రూపుమాపాలని, ముఖ్యంగా టీటీడీ పాలకమండలిలో సాధుసంతులను, పీఠాధిపతులను చైర్మన్ గా డైరెక్టర్లుగా నియమించాలని వారు ప్రభుత్వానికి సూచించారు. కల్తీ ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. గత ప్రభుత్వంలో వై వి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డి ల పై చట్టరీత్య చర్యలు తీసుకొని భవిష్యత్తులో మరెవరు తప్పులు చేయని విధంగా కఠినంగా శిక్షించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జాజం చిన్న సుబ్బయ్య, ఉప్పలపాటి హరిబాబు, కొప్పరపు వెంకట సుబ్బారావు, ఉమ్మడిశెట్టి శ్రీను, పెరమణ విజయ్ కుమార్ ఆచారి, బొంతల హజరత్ కుమార్, జమకాల నరేష్, సురేష్, నవీన్, బాలకృష్ణ, వెంకటేష్, అఖిల్, అనిల్, సాయి పలు హిందూ ధార్మిక సంఘాలు, బజరంగ్ దళ్ ,జనసేన, టిడిపి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుంది

### సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమ



విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : ముత్యాలంపాడు గోకరాజు గంగరాజు కళ్యాణ మండపం నందు సంక్షోభంలోనూ సంక్షేమం అందించి ప్రజల మన్ననలు పొందిన కూటమి ప్రభుత్వ 100 రోజుల పరిపాలనపై 33,29,31,32 డివిజన్ ల ప్రజల భాగస్వామ్యంతో లి"ఇది మంచి ప్రభుత్వం"కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొంన్నారు 33వ డివిజన్ ముత్యాలంపాడు గోకరాజు గంగరాజు కళ్యాణ మండపం 33,29,31,32 డివిజన్ ల ప్రజల భాగస్వామ్యంతో ఇది మంచి ప్రభుత్వ%శీ% కార్యక్రమం నిర్వహించి ప్రజలతో నాయకులతో బొండా ఉమా గారు కేక్ కట్ చేపించి ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది.తొలి 100 రోజుల్లో నే చంద్రబాబు నాయుడు, తన విశిష్ట పాలనతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు సుఖ సంతోషాలతో, సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు అని.సుదీర్ఘ పాలనానుభవం ఉన్న ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు తన విజన్ తో రాష్ట్ర భవిష్యత్తు కోసం చర్యలు తీసుకుంటున్నారని ప్రజలు విశ్వసిస్తున్నారు అని,100 రోజులు ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేతఇది మంచి ప్రభుత్వ%శీ% అని



అనిపించుకుంటుందన్నారు. చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త పాలకుడు జగన్ రెడ్డి,ఆ చెత్త పన్నును రద్దు చేసిన ప్రజా సేవకుడు చంద్రబాబు గారు,అవ్వ తాతల పెన్షన్ 4000,వికలాంగుల పెన్షన్ 6000,లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు యువత భవిష్యత్తుకు మెగాడీఎస్సీ ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ రద్దు,వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందన్నారు, కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని ప్రజల కోసమే పని చేస్తున్నాయని తెలిపారు. చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వానికి 100 రోజులు,ఇందులో 10 రోజులు వరదలతోనే సరిపోయింది అని. అయితే ఆ పది రోజుల్లో వరధ బాధితులను ఆదుకున్న చంద్రబాబు గారి సమర్థత గురించి ప్రజలు వేనోళ్ళ పొగుడుతున్నారు అని.ఈ వంద రోజుల్లో చంద్రబాబు అందించిన పాలనకు వంక పెట్టలేం అని ప్రజలే అంటున్నారు అని. చంద్రబాబు పాలన ఎలా ఉంటుందో ప్రజలకు బాగా తెలుసు అని, ఇప్పటికే మూడు పర్యాయాలు ఆయన పాలనను చూసారు,గత ఐదేళ్లుగా రాష్ట్రం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయింది అని. సెప్టెంబర్ 1 నుండి 10 వ తారీకు వరకు విజయవాడ నగరంలో ప్రజలు వరదలతో అల్లల్లాడిపోతే ఎమ్మెల్యేలుగా తమను ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, నాయకత్వంలో ప్రజల మధ్యనే ఉండాలని వారి క్షేమ సమాచారాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బోటులో తమతో కలిసి ప్రజల వద్దకే వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నారని, ఇటువంటి సమయంలో రాష్ట్రాన్ని చంద్రబాబు ఎలా గట్టెక్కిస్తారా అని చూస్తున్న ప్రజలకు ఈ 100 రోజుల పాలన చూసాక ఒక భరోసా లభించింది అని. అందరి మంచి కోరుతూ, రాష్ట్ర ప్రగతికి పాటుపడుతూ, ప్రజలతో ఇది మంచి ప్రభుత్వ%శీ% అనిపించుకుంది కూటమి సర్కారు అని, దిగ్విజయంగా వంద రోజులు పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా "ఇది మంచి ప్రభుత్వం" పోస్టర్ని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర్ గారు ఆవిష్కరించడం జరిగినది. 33 వ డివిజన్ ఇంచార్జ్ గార్లపాటి విజయ్ కుమార్, 31వ డివిజన్ ఇంచార్జ్ త్రిమూర్తి రాజు, ఏరుబోతు రమణా రావు,దెందుకురి మురళీ కృష్ణ రాజు,సింగం వెంకన్న,పడమటి రామకృష్ణ,జనసేన శ్యామ్ ప్రసాద్,మాల్యాద్రి, కర్ణం శ్రీరాములు,మారుతి తదితరుల పాల్గొన్నారు.

# అట్టహాసంగా మాజీ మంత్రి దివంగత నేత దామచర్ల ఆంజనేయులు సంస్మరణ సభ!

### గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తమ కార్యకర్తలపై వేధింపులకు పాల్పడిన వారిపై చట్టపరంగా న్యాయ పోరాటం చేస్తాం! - దామచర్ల జనార్ధన్



టంగుటూరు, (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని నాయుడుపాలెంలో దివంగత నేత మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు సంస్మరణ సభ ఆయన స్వగ్రామమైన తూర్పు నాయుడుపాలెం ఆదివారం జరిగింది. ముందుగా సమీప గ్రామమైన మల్లవరప్పాడు లో దివంగత నేతలు మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు, టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాలను తెలుగుదేశం పార్టీ నేతలు ఆవిష్కరించడం జరిగింది. తదనంతరం తూర్పు నాయుడు పాలెం లో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం, మెగా జాబ్ మేళా కార్యక్రమాలను ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తదితరులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి దామచర్ల సత్య సభా అధ్యక్షత వహించారు. ముందుగా దివంగత నేతలు దామచర్ల ఆంజనేయులు ఎన్టీ రామారావు విగ్రహాలకు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కొండపి నియోజకవర్గం, జిల్లా మరియు రాష్ట్ర అభివృద్ధి విషయంలో దివంగత నేత మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు అభివృద్ధి విషయంలో ఎనలేని సేవ చేశారని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివా సులు రెడ్డి మాట్లాడుతూ దామచర్ల కుటుంబంతో తమకు 50 సంవత్సరాల అనుభవ చరిత్ర ఉందని గుర్తు చేశారు. అదేవిధంగా 9సార్లు ఒంగోలు పార్లమెంట్ నుండి పోటీ చేయడం జరిగిందన్నారు. ఇంతటి ఆదరణ చూపించిన జిల్లా ప్రజలకు మాగుంట కుటుంబం ఎప్పుడూ రుణపడి ఉంటుందనన్నారు. అదేవిధంగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గురించి మాట్లాడుతూ స్వార్థ ప్రయోజనాల కోసం గత వైసిపి ప్రభుత్వం హయాంలో జిల్లా అభివృద్ధిని భ్రష్టు పట్టించి, నాడు విమర్శలకు లోనై నేడు అధికార కూటమి పక్షం ఎదుట సాగిలా పడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇదిలా ఉండగా గత వైసిపి ప్రభుత్వం హయాంలో ఐదు సంవత్సరాలు పాటు టిడిపి పక్షాలను నిరంతరం వేధించడం, అక్రమ కేసులు బనాయింపులకు పాల్పడిన వ్యక్తులపై, చట్టపరంగా రాజీలేని పోరాటం చేయటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం శాసనసభ్యులు ఎలక్షన్ బాబు, ఒంగోలు మేయర్ గంగాడ, సుజాత, దర్శి ఇంచార్జ గొట్టిపాటి లక్ష్మి, గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు, పర్చూరు మాజీ శాసనస సభ్యులు ఏలూరు సాంబశివరావు, నరసరావుపేట శాసనసభ్యులు ఎల్ శ్రీకృష్ణదేవరాయలు పాల్గొని ప్రసంగించడం జరిగింది. అదేవిధంగా తూర్పు నాయుడుపాలెంలోని నూతనంగా నెలకొల్పనున్న 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ కు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ భూమి పూజ చేయడం జరిగింది. రా బాబు మూడు నెలల్లో పూర్తి స్థాయిలో నిర్మాణం జరిగి అందుబాటులోకి వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ వారి కార్యకర్తలు, టంగుటూరు మండల స్థాయి టిడిపి నా యకులు బెల్లం జయంత్ బాబు, కామని విజయ్ కుమార్, చదలవాడ చంద్రశేఖర్, తదితర నియోజకవర్గ జిల్లాస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఇదిలా ఉండగా ఈ వైద్య శిబిరంలో ఆస్టల్ రమేష్ హాస్పిటల్స్ సంబంధించిన డాక్టర్లు (ఒంగోలు), రక్తదాన శిబిర నికి సంబంధించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ(ఒంగోలు), జాబ్ మేళా కార్యక్రమానికి సంబంధించి 40 కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు మరియు 2000 మంది లబ్ధిదారులు అప్లికేషన్ పెట్టుకోవడం జరిగింది.



# ఆక్రమణదారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కదిరి శాసనసభ్యులు



నల్లచెరువు, (శుభోదయం న్యూస్): మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న భవనం ఆక్రమణలకు గురవడంతో కబ్జాదారులపై కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదివారం ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల కేంద్రంలోని స్థానిక కే. పూలకుంట రోడ్డులో గత 20 ఏళ్ల క్రితం బడుగు బలహీనవర్గాల విద్యార్థుల వసతి కోసం బీసీ సంక్షేమ వసతిగృహం నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.అయితే అప్పటి నుండి అది అర్ధాంతరంగా,అసంపూర్తిగా ఆగిపోయింది.దీంతో మండలానికి చెందిన కొంతమంది దానిని ఆక్రమించి తమ సొంత అవసరాలకు ఉపయోగించుకుంటున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు.ఈ విషయమై ఆదివారం కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కబ్జాకు గురైన అసంపూర్తి బిసి వసతి గృహాన్ని పరిశీలించారు.అనంతరం కబ్జాదారులపై మండిపడ్డారు.రెండు గంటలలో ఖాళీ చేయకపోతే తమపై చట్టపరంగా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే వెంట వచ్చిన కదిరి ఆర్డిఓ వంశీకృష్ణ,తాహసిల్దార్ రవికుమార్, మరికొంతమంది రెవెన్యూ సిబ్బందికి వెంటనే దీనిని కాలి చేయించాలని ఆదేశించారు. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

### భారతదేశం గర్వించదగ్గ మహానటుడు చిరంజీవి

# తెలుగుజాతి ఆణిముత్యం చిరంజీవి

### రాష్ట్ర చిరంజీవి యువత నాయకులు, జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి





స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్)భారతదేశ చలనచిత్ర పరిశ్రమలో డాన్సుల విభాగంలో ప్రపంచ రికార్డు సాధించిన తొలి నటుడు పద్మవిభూషణ్, డాక్టర్ చిరంజీవి దేశం గర్వించదగ్గ మహానటుడని రాష్ట్ర చిరంజీవి యువత నాయకులు, జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. డాన్సుల విభాగంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చిరంజీవికి స్థానం దక్కటం పట్ల అయన ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. తన 150 సినిమాల్లో డాన్సులతో పసి పిల్లల దగ్గర నుంచి పండు ముసలి వాళ్ళ వరకు అలరించిన ఒకే ఒక నటుడు చిరంజీవంటూ కొనియాడారు. దక్షిణ భారతదేశంలో చిరంజీవి సాధించిన రికార్డులు, పొందిన అవార్డులు మరే నటుడు సాధించలేదని భవిష్యత్ లో ఎవరూ కూడా సాధించలేరంటూ వ్యాఖ్యానించారు. 3 నంది , 9 ఫిలింఫేర్ అవార్డులతో పాటూ రఘుపతి వెంకయ్య నాయుడు, పద్మభూషణ్, పద్మవిభూషణ్ వంటి దేశం అత్యున్నత పురస్కారాలు చిరంజీవిని వెతుక్కుంటూ వచ్చాయన్నారు. అతి తొందరలోనే భారతరత్న కూడా చిరంజీవిని వరిస్తుదంటూ బాష్యం చెప్పారు. తెలుగుజాతికి దొరికిన ఆణిముత్యం చిరంజీవని ఆయనకు ప్రజల ఆశీస్సులు భగవంతుని ఆశీర్వాదాలు సదా ఉండాలని ఆళ్ళ హరి అభిలాషించారు.

# పర్యావరణం కోసం జీవనశైలిపై అవగాహన



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం పురపాలక శాఖ, అటవిశాఖ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పర్యావరణం కోసం జీవనశైలి (లైఫ్ ) అంశాలపై ప్రజలకు అవగాహన ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.అందులో భాగంగా కనిగిరి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్ సెంటర్ నందు శక్తిని,నీటిని పరిరక్షించడం,సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడకూడదని,వ్యర్థాలను తగ్గించడం ఆరోగ్యకరమైన జీవనశైలిని అడాప్ట్ చేసుకోండం ఇ-వ్యర్థాలను తగ్గించండం పై అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా కనిగిరి పురపాలక సంఘం చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ లైఫ్ అంటే 'పర్యావరణానికి జీవనశైలి' అని నేడు మనమందరం ఏకతాటిపైకి వచ్చి పర్యావరణం కోసం జీవనశైలిని అలవర్చుకోవాల్సిన అవసరం ఉందిని అన్నారు.పర్యావరణ నాణ్యత కోసం రోజువారీ జీవితంలో చెత్త ఉత్పత్తి తగ్గించుకావాలని కోరారు.అనంతరం లైఫ్ కోసం ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, హెల్త్ ఇన్స్పెక్టర్,శానిటరీ సెక్రెటరీల ఆధ్వర్యంలో మురుగు నీటి కాలువలలో పూడిక తీసి శుభ్రపరచడం జరిగింది.కార్యక్రమంలో కనిగిరి ఫారెస్ట్ ఆఫీసర్ ఎస్. నరసింహం,పెద్ద ఇర్లపాడు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్.

# కూటమి ప్రభుత్వంలో 100 రోజుల్లోనే విప్లవాత్మక నిర్ణయాలు

# కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్




నల్లచెరువు, ( శుభోదయం న్యూస్ ): కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ముందుకు సాగుతూ ప్రజలకు మేలు చేసే మంచి ప్రభుత్వంగా పేరు తెచ్చుకుంటుందని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ జరుపుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వివర్స్ కాలనీలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయనకు బాల సంచాలకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంతో వందరోజులలో ప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరించారు. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టినప్పటి నుండి ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులకు వికలాంగులకు వైవిధ్యులకు రూ.3వేలు ఉన్న పెన్షన్ రూ.4వేలకు పెంచి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట ప్రకారం అధికారం చేపట్టిన మొదటి నెల రోజుల్లోనే మెగా డీఎస్సీ విడుదల చేయడం జరిగిందన్నారు. పేదవారి ఆస్తులను కాజాయాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం



తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి పేదవాడి ఆస్తులను కాపాడిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. పేదవాడి ఆకలి తీర్చేందుకు ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం కూల్చివేసిందన్నారు.వాటిని పున ప్రారంభించి ఐదు రూపాయలకే పేదవారి ఆకలి తీరుస్తున్న ప్రభుత్వం తెదేపదేనన్నారు. అంతేకాకుండా విజయవాడ వరద బాధితులకు పది రోజుల్లోనే మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాత్రింబవళ్లు కష్టపడి పరిస్థితులు చక్కదిద్దడం జరిగిందన్నారు.గత ప్రభుత్వంలో ఉద్యోగస్తులకు వేతనాలు సరైన సమయానికి అందించక ఎన్ని ఇబ్బందులకు గురి చేసిందో గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వంలో ఉద్యోగస్తులకు ఒకటో తారీకు వేతనాలు పడడం విశేషమన్నారు.గత వైసిపి ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు.జలజీవన్ పథకంలో వైసిపి ప్రభుత్వం 4500 కోట్లు స్కామ్ చేసి ప్రజలకు ఇంటింటికి వేయాల్సిన కుళాయి ఆగిపోయాయని పేర్కొన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమాన్ని చూపిస్తున్న మన ప్రభుత్వం మంచి ప్రభుత్వమని కొనియాడారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్తులు కబ్జాలకు గురయ్యాయని వాటిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తుల్ని కాపాడాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీవో వంశీకృష్ణ, మండల తాహసిల్దార్ రవికుమార్,ఎంపీడీవో శకుంతల,ఏపీఎం రవీంద్ర, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాదలపల్లి అబ్దుల్ ఖాదర్,దాదెం శివారెడ్డి, మాజీ ఎంపీపీ బాబు సాబ్, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ నాయుడు, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు అంజినప్ప,నాయకులు అశ్వత్ నాయుడు,లక్ష్మీపతి నాయుడు, మేజర్ పంచాయతీ సర్పంచ్ పంచరత్నమ్మ,ఎంపీటీసీ-2 సోమియా, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై పోలీస్ పంజా విసిరిన ఎస్సై కిషోర్ బాబు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని కొత్తపల్లి గ్రామ పొలాల్లో 9 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 1,13,560 (ఒక లక్ష పదమూడు వేల ఐదు వందల అరవై రూపాయలు) నగదును సీజ్ చేసినట్లు పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టం తన పని తాను చేస్తుంది అనేది ప్రతి ఒక్కరు గుర్తించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో అక్రమ మద్యం, మత్తు పానీయాలు, గుట్కా, గంజాయి ,పేకాట లాంటి చట్ట వ్యతిరేకమైన పనులు నిర్వహిస్తే చట్ట ప్రకారం శిక్ష అర్హులు అవుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పామూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### బాల్ బ్యాడ్మింటన్, ఖోఖో, రెజ్లింగ్, బాక్సింగ్,

# బాస్కెట్ బాల్ జిల్లా స్కూల్ గేమ్ సెలక్షన్స్



పల్నాడు, (శుభోదయం న్యూస్): బాల్ బ్యాడ్మింటన్ బాలుర అండర్ 14, అండర్17 ఉమ్మడి గుంటూరు జిల్లా ఎంపికలు జిల్లా పరిషత్తు హై స్కూల్ పసుమర్రు గ్రామం చిలకలూరిపేట నియోజకవర్గంలో సెప్టెంబర్ 25 న,బాల్ బ్యాట్మింటన్ బాలికల అండర్ 14, అండర్ 17 జిల్లా పరిషత్ హై స్కూల్ శ్యామలాపురం మండలం వినుకొండ నియోజకవర్గంలో 26 సెప్టెంబర్, ఖో ఖో అండర్ 14 మరియు అండర్ 17 బాలురు, బాలికలు బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ కారంపూడి అక్టోబర్ 1న మాచర్ల నియోజకవర్గం.రెజ్లింగ్ అండర్ 14, 17 బాలురు, బాలికలకు, సోషల్ వెల్ఫేర్ స్కూల్ అచ్చంపేట, పెదకూరపాడు నియోజకవర్గము 24 సెప్టెంబర్.సెపక్ తక్ర అండర్ 14, 17బాలుర మరియు బాలికలు జిల్లా పరిషత్ హై స్కూల్ నందిగామ గ్రామంలో సెప్టెంబరు 26 న సత్తెనపల్లి మండలం సత్తెనపల్లి



నియోజకవర్గం.బాస్కెట్ బాల్ అండర్ 14, 17 బాలుర మరియు బాక్సింగ్,అండర్ 14,17 బాలురు,



బాలికలు ఏఎంజి హైస్కూల్ సెప్టెంబర్ 28న చిలకలూరిపేట.బాస్కెట్ బాల్ 14 అండర్ 17 ఉమ్మడి గుంటూరు జిల్లా బాలికలు ఎంపికలు మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ నరసరావుపేట పల్నాడు జిల్లాలో సెప్టెంబరు 30 న జరుగును.ఎంపికలకు వచ్చువారు ఉదయం 9 గంటలకు సరైన ధ్రువపత్రములతో హాజరు కావాలని పల్నాడుజిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ యన్ సురేష్ కుమార్ తెలిపారు.వివరాలకు 9505143567 సంప్రదించగలరు.

# బూచేపల్లి, చెవిరెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపినముల్లంగి రవీంద్రారెడ్డి



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా యూత్ జాయింట్ సెక్రెటరీ ముల్లంగి రవీందర్ రెడ్డి నూతనంగా ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన మంచి మనసున్న మనిషి మానవతా దృక్పథం ఉన్న మనిషి ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండదండగా నిలబడగలిగిన వ్యక్తి మా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి అదేవిధంగా నిగర్వి ప్రజలకు



అత్యంతచే రువుగా ఉండే వ్యక్తి మాట తప్పని మనస్తత్వం ఉన్న వ్యక్తి పేదవారి పట్ల ప్రేమగా వ్యవహరించే వ్యక్తి మా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్న గారిని ప్రకాశం జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించడం మాకు ఎంతో గర్వకారణం వారిరువురికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ హృదయపూర్వకంగా మీ వెంట నడిచి మీ సైన్యంగా పనిచేస్తామని తెలియజేసుకుంటూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు.

### వెంకన్న శరణు వేడితే అనుగ్రహిస్తాడు..

# అపచారం చేస్తే శిక్షిస్తాడు

### యారవ శ్రీనివాసులు, ఏఎంసీ చైర్మన్ కనిగిరి



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): ఏడుకొండల స్వామిని శరణు వేడితే అనుగ్రహిస్తాడని అలాగే తిరుమల తిరుపతి దేవస్థానము లో అపచారం చేస్తే శిక్షిస్తాడని వైసీపీ నాయకులు గుర్తించాలని కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు అన్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల శ్రీనివాసుని ప్రసాదం లడ్డు లో వినియోగించే నెయ్యిలో కల్తీ చేసి భక్తుల నమ్మకాన్ని వమ్ము చేసిన వైసీపీ నాయకులు ఫలితం అనుభవిస్తారని ఆయన అన్నారు. వైసిపి నేతలు చేసిన అపచారంతో దేశవ్యాప్తంగా వెంకన్న భక్తులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారని అన్నారు. పరమ పవిత్రమైన లడ్డు తయారీలో జంతువుల కొవ్వు నుంచి తీసిన పదార్థాన్ని కలపడం పైశాచిక చర్యని , ఇలాంటి అపచారాల కు సహకరించిన వారు కూడా దోషులవుతారని తెలిపారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో మెగాస్టార్ కొణిదెల చిరంజీవికి చోటు లభించడం తెలుగు వారికి గర్వించదగిన విషయం

### - అఖిల భారత చిరంజీవి యువత కదిరి నియోజకవర్గం అధ్యక్షులు లక్ష్మణ కుటాల



తనకల్లు, (శుభోదయం న్యూస్): ఇండియన్ మైకల్ జాక్సన్ గా నటనలోనే కాకుండా అద్భుతమైన అసామాన్యమైన 150 సినిమాలకు పైగా డాన్స్ చేస్తూ అభిమానులను అలరిస్తున్న అన్నయ్య మెగాస్టార్ పద్మ విభూషణ్ డాక్టర్ చిరంజీవి కి గిన్నిస్ వరల్డ్ రికార్డులో అరుదైన గౌరవం లభించింది.డాన్స్ అంటే మెగాస్టార్ చిరంజీవి గారే నాటికీ నేటికీ. తెలుగు సినీ కళామతల్లికి సేవలు అందించడమే కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన కోట్లాది మంది అభిమానుల ఆరాధ్య దైవం అన్నయ్య మెగాస్టార్ చిరంజీవి గారికి ఈ ఘనత దక్కడం మెగా అభిమానులుగా మాకు ఎంతో గర్వంగా ఉందని లక్ష్మణ కుటాల తెలియజేశారు.

# ప్రజా ప్రభుత్వానికి వందరోజులు



తనకల్లు ( శుభోదయం న్యూస్): తనకల్ మండలం దిగువ తొట్లి పల్లి పంచాయతీ, దిగువ తొట్లి పల్లి లో ఇది మంచి ప్రభుత్వం ప్రజావేదిక కార్యక్రమంలో తనకల్లు మండలం తెలుగుయువత అధ్యక్షులు కావడి ప్రవీణ్‌కుమార్ పాల్గొని మాట్లాడాడు. ప్రజా ప్రభుత్వానికి వంద రోజులు పూర్తి అయిందని, రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత లాభంగా ప్రభుత్వం నడుచుకుంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, సీనియర్ నాయకులు వెంకటేష్, మాజీ సర్పంచ్ కృష్ణప్ప, తెలుగుయువత మహబూబ్ బాషా, వెంకటరమణ, భీమన్న, శ్రీనివాసులు, నారెప్ప, వేమనారాయణ, నరసప్ప, శివన్న మరియు సచివాలయ సిబ్బంది మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయకచవితి సందర్బంగా అన్నసమారాధన ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్





విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్ ): గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో సగర కాలనీలో వినాయకచవితి సందర్భంగా అన్న సమారాదన కార్యక్రమం నిర్వహించబడినది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం (జగన్) పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు, అనంతరం కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఇలాంటి కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేసిన కమిటీ వారికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, ద్రోణాద్రి అప్పలనాయుడు, రుక్మిణి, సూరిఅప్పారావు, గా. నూకరాజు, డి. శ్రీను,సగర సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కెమిక ఫార్మా పరిశ్రమలో గాయపడ్డ కార్మికుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గని శెట్టి




విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): పరవాడ మండలం ఫార్మాసిటీలో కెమిక ఫార్మా పరిశ్రమలో గాయపడ్డ కార్మికుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలి. ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గని శెట్టి డిమాండ్. పరవాడ. మండలంలో ఫార్మా సిటీలో కెమిక పరిశ్రమలో నిర్మాణ పనులు జరుగుతున్నప్పుడు పై కప్పు పనులు చేస్తుండగా పశ్చిమబెంగాల్ కు చెందిన ఐ విల్ షేక్ 21 కార్మికుడు సేఫ్టీ బెల్ట్ మారుస్తున్న సందర్భంలో ఒక్కసారిగా అదుపుతప్పి కుప్పకూలి పడిపోయినట్టు తోటి కార్మికులు తెలియజేస్తున్నారనిదీనిపై ఆదివారం గని శెట్టి మాట్లాడుతూ జరిగిన ప్రమాదంపై వెంటనే సమగ్ర విచారణ చేసి గాయపడ్డ కార్మికుడికి మెరుగైన వైద్య సేవలనుంచాలని ఆయన కోలుకునే వరకు జీతం చెల్లించాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

## ఆవు దూడ క్షేమం -సకాలంలో స్పందించిన పశువైద్య సహాయకులు



తనకల్లు, (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం మల్లిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల పెద్దపల్లి గ్రామంలో నివాసముంటున్న నరేందర్ రెడ్డి అనే రైతు తన పాడి పశువు ఉదయం 11 గంటల నుండి ప్రసవ నొప్పులతో బాధపడుతుందని బొంతలపల్లి ప్రభుత్వ పశువైద్యశాలలో పనిచేస్తున్న పశువైద్య సహాయకులు పి విజయ్ కుమార్ గారికి సమాచారం ఇవ్వడం జరిగింది... సమాచారం అందిన పలు నిమిషాలలో అక్కడికి చేరుకొని గంటన్నర పాటు శ్రమించి గర్భంలో పురి తిరిగి ఉన్న దూడను సరిచేసి సాధారణ ప్రసవం చేయడం జరిగింది... గత నాలుగు సంవత్సరాలుగా ఇదే ప్రాంతంలో పశుసంవర్ధక సహాయకులుగా పనిచేసి పదోన్నతిపై మరొక ప్రాంతానికి వెళ్ళినప్పటికీ సమాచారం అందిన వెంటనే సకాలంలో స్పందించి ఆవు దూడను కాపాడినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు... మునుపు అందించిన సేవలను నెమరు వేసుకుంటూ అభినందనలు తెలియజేశారు.

## వినాయకచవితి సందర్బంగా అన్నసమారాధన.... ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్....




విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్): గాజువాక నియోజకవర్గం. వడ్లపూడి 87వ వార్డ్ పరిధిలో సగర కాలనీలో వినాయకచవితి సందర్భంగా అన్న సమారాదన కార్యక్రమం నిర్వహించబడినది .



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం (జగన్) పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు, అనంతరం కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఇలాంటి కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేసిన కమిటీ వారికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, ద్రోణాద్రి అప్పలనాయుడు, రుక్మిణి, సూరిఅప్పారావు, గా. నూకరాజు, డి. శ్రీను,సగర సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## సీఎం చంద్రబాబు నాయుడు మాటలను సొల్లు అని సంబోధించిన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్




సెంట్రల్ రిపోర్టర్, విజయవాడ, (శుభోదయం న్యూస్): ఒక ప్రభుత్వ ఉద్యోగ అయింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వీడియో ప్రసంగాన్ని సొల్లు అని వ్యాఖ్యానించిన అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర రావు.తిరుపతి లడ్డుపై సిఎం చేసిన వ్యాఖ్యలకు సంభందించిన వీడియో ను విజయవాడ, మెటార్ వెహికిల్స్ ఇన్సపెక్టర్స్ గ్రూపులో పోస్టు చేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆ పోస్టును ట్యాగ్ చేస్తూ అమర్యాదకరంగా స్పందించిన విజయవాడకు చెందిన మెటార్ వెహికిల్ ఇన్సపెక్టర్ ఉమామహేశ్వరరావు.తిరుపతి లడ్డులో అపవిత్ర పదార్థాలుకలిసాయి అని సికె కన్వెన్షన్ సెంటర్ లో ఎన్డీఏ కూటమి సమావేశంలో సిఎం సంచలన వ్యాఖ్యలు..ఈ వ్యాఖ్యలకు సంభందిచిన వీడియోను మోటార్ వెహికిల్స్ ఇన్సపెక్టర్ గ్రూపులో పోస్ట్ చేసిన మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్అయితే ఈ పోస్టును ఉద్దేశించి సోల్లు అంటూ విజయవాడ లో అసిస్టెంట్ వెహికిల్ ఇన్సపెక్టర్ గా పనిచేస్తున్న ఉమా మహేశ్వరరావు పోస్ట్ చేశారు.ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి ముఖ్యమంత్రి వ్యాఖ్యలను అగౌరవ పరిచే విధంగా మాట్లడడం పట్ల అత్యంత ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్న ప్రజలు దీనిమీద సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకొని ఇలాంటివి మరలా జరగకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నారు.

# ప్రతి ఇంటికి కరపత్రాలను పంపిణీ చేసిన కూటమి నాయకులు

### ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



యాడికి, సెప్టెంబర్ 22 (శుభోదయం న్యూస్) : తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం కొలువయ్యి వంద రోజులు పూర్తయిన సందర్భంగా "ఇది మంచి ప్రభుత్వం"" కార్యక్రమాన్ని యాడికి పట్టణ ప్రజలను కలిసి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించడం జరిగింది. సూపర్ సిక్స్ నందు ప్రవేశపెట్టిన 4000 రూపాయలకు పెన్షన్ పెంపు , ఉచిత ఇసుక పంపిణీ ,నిరుద్యోగులకోసం డీఎస్సీ నోటిఫికేషన్ అమలు



చేసినట్లు తెలియజేశారు. టిడిపి జనసేన, బిజెపి, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని పాత పోలీస్ స్టేషన్, ఆర్యవైశ్య వీధి, బస్టాండ్ ప్రాంతాల్లో నిర్వహించారు. కూటమి ప్రభుత్వం వచ్చి వంద రోజులు అయిన సందర్భంగా సాధించిన విజయాలను స్థానిక ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందనీ అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంచాయితీ శాఖ మరియు అటవీ శాఖలో తీసుకొచ్చిన మార్పులను వివరించారు.100 రోజుల పాలనలో విప్లవాత్మక గ్రామసభల నిర్వహణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావడం, గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చెయ్యడం, ప్రతీ ఇంటికి నీటి కనెక్షన్ అందించేలా చర్యలు, రాష్ట్రంలో 50% పచ్చదనం ఉండేలా మొక్కలు నాటే కార్యక్రమం, చెత్త నుండి సంపద సృష్టించాలనే బృహత్తర ఆలోచన ఇలా ఎన్నో సంస్కరణలతో పాలన సాగిస్తున్న ప్రభుత్వం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం మరియు బీజేపీ మండల కన్వీనర్లు సునీల్ కుమార్,రుద్రమనాయుడు గంగాధర్ మరియు మాజీ ఎంపిపి వేలూరు రంగయ్య ,పట్టణ అధ్యక్షుడు ఆదినారాయణ, చింతా చౌదయ్య,మాజీ ఎంపీటీసీ దడియాల ఆది, రాజశేఖర్ ,తాంద్ర విక్రం, నరసింహ చౌదరి, రాజారెడ్డి అనిత, అరుణమ్మ, గన్నె రమేష్, గోపి, జనసేన ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ ,మధు ఆచారి, నాగభూషణం, సోమరాజేష్ ,గణేష్, హేమంత్బ కూటమి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ జీవన జ్యోతిర్లింగ శివాలయానికి రెండు లక్షలు విరాళాన్ని అందించిన లక్ష్మణ్ గోని సరిత సురేందర్ గౌడ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో తేదీ 22.09.2024 ఆదివారం రోజున జిన్నారం గ్రామంలోప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ జీవన జ్యోతిర్లింగ శివాలయానికి జిన్నారం మండలం మాదారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లక్ష్మ గోని సరిత సురేందర్ గౌడ్, జిన్నారం గ్రామ శివాలయ నిర్మాణ కమిటీ సభ్యులకు రూ:200000, రెండు లక్ష రూపాయలు విరాళాన్ని అందించడం జరిగింది, ఈ సందర్భంగా లక్ష్మగోని సురేందర్ గౌడ్ మాట్లాడుతూ దేవాలయాలు ప్రజలకు భక్తిశ్రద్ధలను విశ్వాసాన్ని మానసిక ఉల్లాసాన్ని మతసామరస్యాన్ని శాంతిని ఐక్యమత్యానికి ప్రతిబింబించే విధంగా దోహదపడుతాయిఅన్నారు.ఈ యొక్క మహా శక్తివంతమైన శ్రీశ్రీశ్రీ జీవన జ్యోతిర్లింగ శివాలయానికి విరాలని అందించే భాగ్యాన్ని మా కుటుంబానికి ఈ అవకాశం రావడం సంతోషంగా ఉందని భగవంతుడు రాష్ట్ర ప్రజలను ఆయు ఆరోగ్యవంతులుగా చల్లగా చూసి పాడి పంటలు పశువులు సుభిక్షంగా ఉండాలని పంటలు విస్తృతంగా పండాలని కృపాకటాక్షాలను కలిగించాలని ఈ సందర్భంగా కమిటీ సభ్యుల సమక్షంలో భగవంతుని కోరుకుంటూ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ జ్యోతిర్లింగ శివాలయానికి దాతలు విరాళాన్ని అందించి భగవంతుని కృపకు పాత్రులు కావాలని అన్నారు. జిన్నారం గ్రామ శ్రీశ్రీశ్రీ జీవన జ్యోతిర్లింగ శివాలయ నిర్మాణ కమిటీ సభ్యులు, ఈ సందర్భంగా మాదారం గ్రామానికి చెందిన లక్ష్మగోని సరిత సురేందర్ గౌడ్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులుబుక్క శ్రీకాంత్, పని భూషణ్ గుప్త, బండి మహేందర్ గౌడ్, మంద రమేష్, రాజేందర్ రెడ్డి, అనిల్ రెడ్డి, లక్ష్మణ్ గుప్తా, మాదారం గ్రామానికి చెందిన నాయకులు గణేష్, భాస్కర్ గౌడ్ పాల్గొనడం జరిగింది.

# బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శివకుమార్ తండ్రి అనారోగ్యంతో మృతి

### పరామర్శించిన రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): గుమ్మడిదల మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శివకుమార్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మండల తాజా మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ తో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. శివకుమార్ తండ్రి మృతి పట్ల తీవ్ర దిగ్బాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ నాయకుల కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దాదిగూడెం నూతన మత్స్యకార సంఘం ఏర్పాటు

నీలం మధు చేతుల మీదుగా

నూతన సంఘం పత్రాలు అందుకున్న మత్స్యకారులు



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): జిన్నారం మండలం ఊట్ల గ్రామపంచాయతీలో గల మత్స్యశాఖ సంఘంలో 20 సంవత్సరాల నుంచి నడుస్తున్న సమస్యకు రెండు గ్రామాల ప్రజలు పరిష్కారం చేసుకున్నారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ ను చిట్కుల్



ఎన్ ఎమ్ ఆర్ కార్యాలయంలో సంఘం సభ్యులు కలిసి ఆయన చేతుల మీదుగా ఊట్ల మత్స్య శాఖ సంఘం నుంచి ఐదు కుంటలను దాదిగూడ: గ్రామనికి సంబంధించి నూతనంగా ఏర్పాటు అయిన మత్స్యశాఖ సంఘం సభ్యులు పత్రాలు అందుకున్నారు. పూర్తి ప్రక్రియకు సహకరించిన నీలం మధు ముదిరాజ్ కి మత్స్యకార సంఘం సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వావిలాల సింగిల్ విండో మాజీ ఛైర్మెన్ గడ్డపోతారం మాణిక్యరావు ముదిరాజ్ , సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకర బోయిన మహేష్ ముదిరాజ్, గాది గూడెం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దాది రమేష్ ముదిరాజ్, సంఘం నాయకులు బొగురు సత్యనారాయణ, పూజారి శ్రీనివాస్,గంగు బిక్షపతి,దాది శ్రీనివాస్, కొరవి దేవేందర్, బిక్షపతి ,బిక్షపతి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మేజిక్ బస్సు అనే కంపెనీతో ఆవగాహన ఒప్పందం




గుంటూరు, (శుభోదయం న్యూస్ ): ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలంలో తెనాలి సమీపంలో గల ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల ప్రియదర్శిని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మేజిక్ బస్సు అనే కంపెనీతో ఒక అవగాహన ఒప్పందం చేసుకొంది. ఈ ఒప్పందం ప్రకారం మేజిక్ బస్సు, ప్రియదర్శినితో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ఇంటర్న్ షిప్ అందించి, ఉద్యోగ ఆవకాశాలు కల్పిస్తామని కంపెనీ రీజినల్ హెడ్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల చైర్మన్ శ్రీ చందు రామారావు మాట్లాడుతూ మేజిక్ బస్సు మన రాష్ట్ర అభివృధిలో పాలు పంచుకోవటం ఎంతో సంతోషమని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ వి పవన్ కుమార్ మాట్లాడుతూ ఈ రకమైన ప్రోగ్రామ్‌లు విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొందించడంలో సహాయపడతాయి మరియు బహుళ జాతీయ కంపెనీలలో ఉద్యోగాలు పొందడంలో వారికి సహాయపడతాయి అని తెలిపారు.

## అతి పవిత్రమైన తిరుపతి లడ్డుకు అపవిత్రత కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీశారు సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు




హైదరాబాద్, (శుభోదయం న్యూస్): ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి పాత్రుడైన తిరుపతిలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో లడ్డు విషయమై రాజకీయాలు చేసుకోవడం అత్యంత బాధాకరమైన విషయం అన్నారు గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా ఆదివారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ నీ దర్శనం కాకపోయినా నీ ప్రసాదం చూస్తే నిన్ను చూసినట్టే అని మురిసిపోయేవాళ్లం కానీ ఈనాడు ఈ ప్రసాదం చూస్తేనే భయపడే స్థితికి వచ్చామని , ఇకనైనా ఉన్నత అధికారులు కళ్లు తెరవాలన్నారు. తిరుపతి లడ్డు రుచి, వాసన ప్రపంచంలో ఏ లడ్డుకు ఉండదన్నారు. పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ లడ్డు పవిత్రతను దెబ్బతీస్తున్నారన్నారు. ఇకనైనా మేల్కొని దేవాలయం పై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రామకోటి ప్రతినిధులు చిగుర్లపల్లి వెంకటేశం, ముడిపడిగ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 30న జరిగే ప్రదర్శన మహా ధర్నా ను జయప్రదం చేయండి




రామగుండం: సెప్టెంబర్22, (శుభోదయం న్యూస్) గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో ల ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సెప్టెంబర్ 30న జరిగే చలో హైదరాబాద్ మహా ధర్నా విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ లు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను,మూడు క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలని,స్కీం, కార్మికులకు,కాంటాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని,మోటార్, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు.సింగరేణిలో బొగ్గు బ్లాక్ ల వేలం ప్రక్రియ నుండి తెలంగాణ బొగ్గు బ్లాక్ లను తొలగించాలని తెలంగాణలో ఉన్న బొగ్గు బ్లాక్లను సింగరేణికే కేటాయించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకే ప్రాజెక్టులు కేటాయించాలని ప్రభుత్వాం యాజమాన్యం సింగరేణి లాభాల్లో కార్మికులకు 35%వాట చెల్లించాలని సొంత ఇంటి కల అమలు చేయాలని కార్మికుల మారు పేరుల మార్పిడి సమస్యను వెంటనే పరిష్కరించాలని తదితర డిమాండ్ల సాధన కై ఈ నెల 30న జరిగే చలో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ప్రదర్శన, ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నా కార్యక్రమాల లో సింగరేణి కార్మికులకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈ నరేష్,జి మల్లేశం,ఎడ్ల రవికుమార్, ఎన్ రాజేందర్, ఎస్ ప్రసాద్, ఐ సాంబయ్య.తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు అసెంబ్లీ బొల్లారం మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి పాల్గొన్నారు వారు




మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ అధ్యక్షుడు 200 సభ్యత్వం చేయాలి మండల పదాధికారులు 300 సభ్యత్వం చేయాలి జిల్లా పదాధికారులు 500 సభ్యత్వం చేయాలి అని జిల్లాలోని మొదటి స్థానంలో బొల్లారం మున్సిపాలిటీని ఉండేలా చూడాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మేఘన రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందరూ ఉండి కూడా అనాధగా చనిపోయిన రాజా బహదూర్ కు అంత్యక్రియలు నిర్వహించిన ఎండిఆర్ ఫౌండేషన్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): వివిధ రాష్ట్రాల ప్రజలు ఉంటున్న మన మినీ ఆసియాగా పిలువబడుతున్న పటాన్చెరువులో నేపాల్ లోని చిట్యాంగ్ జిల్లాకు చెందిన 42 సంవత్సరాల రాజా బహదూర్ 15 సంవత్సరాల క్రితం పెళ్లి చేసుకొని మంచి జీవితం అనుభవించాలని పటాన్చెరు పారిశ్రామిక ప్రాంతంలోని పాశమైలారం వద్ద ఓ కంపెనీలో పని చేస్తూ తాగుడుకు, గంజాయికి బానిసైన రాజా బహదూర్ తన భార్యను కూడా వదిలేసి దాదాపు పది సంవత్సరాల నుంచి ఒక్కడే ఒంటరిగా జీవిస్తూ, చేస్తున్న ఉద్యోగం, వచ్చిన డబ్బులు కేవలం చెడు అలవాట్ల వల్ల నిన్న అతడు ఉంటున్న ఇంట్లో మృతి చెందడం జరిగింది. కటిక పేదరికంలో ఉంటున్న వారి కుటుంబ సభ్యులు నేపాల్ నుంచి ఇక్కడి వరకు వచ్చే పరిస్థితి లేకపోవడంతో స్థానిక పోలీసు వారు ఎం డి ఆర్ ఫౌండేషన్ ను సంప్రదించి అంత్యక్రియలు నిర్వహించాలని కోరగా ఎం డి ఆర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు అతడికి అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది.

## ప్రతి దళిత జర్నలిస్ట్ హాజరై చైతన్య సదస్సు ను జయప్రదం చేద్దాం: దొమ్మాటి శివకుమార్

దళిత జర్నలిస్ట్ చైతన్య సదస్సు కరపత్రాలను ఆవిష్కరించిన

తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎర్రోళ్ల శ్రీనివాస్.



హైదరాబాద్:(శుభోదయం న్యూస్ ): దళిత జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 27న రవీంద్రభారతిలో జరిగే దళిత జర్నలిస్టుల చైతన్య సభను ప్రతి దళిత జర్నలిస్టు హాజరై విజయవంతం చేయాలని, దళిత జర్నలిస్ట్ ల ఫోరం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్ తెలిపారు. మాజీ మంత్రి, సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ చేతుల మీదుగా, దళిత జర్నలిస్ట్ ఫోరం చైతన్య సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్ట్ ఫోరం గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్, ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్ లు మాట్లాడుతూ... దళిత



జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మొదటి ప్రధాన కల్పించాలని, అక్రిడేషన్ కమిటీలో స్థానం కల్పించాలని, దళిత సీనియర్ జర్నలిస్టులకు నామినేట్ పోస్టులు కల్పించాలని వివిధ అంశాలపై సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి జర్నలిస్టు 27న రవీంద్ర భారతిలో జరిగే కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు, మంత్రులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రాజు, గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షులు బాబురావు, గ్రేటర్ కార్యవర్గ సభ్యులు సీనియర్ జర్నలిస్టులు రాములు, మహేందర్, రాయుడు, సాగర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆవు నెయ్యి స్వచ్ఛతకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం: తితిదే ఈవో



తిరుమల: ఆవు నెయ్యి స్వచ్ఛతకు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని తితిదే ఈవో జె.శ్యామలరావు తెలిపారు. శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగంపై దేశ వ్యాప్తంగా భక్తులు ఆందోళనకు గురవుతున్నవేళ తాజా పరిస్థితిని ఈవో వివరించారు.ప్రస్తుతం నందిని, ఆల్ఫా ఫుడ్స్ నుంచి రూ.475కు స్వచ్ఛమైన ఆవు నెయ్యి కొనుగోలు చేస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం తీసుకుంటున్న ఆవు నెయ్యితోనే ప్రసాదాలు తయారు చేస్తున్నామని తెలిపారు.“నెయ్యిలో కల్తీ జరిగిందని తేలడంతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. నెయ్యి విషయంలో పొరపాట్లు జరగకుండా 18 మందితో సెన్సరీ ప్యానల్ ఏర్పాటు చేశాం. మూడు నెలల్లో సెన్సరీ ల్యాబ్ కూడా పెట్టాం. ఎన్‌డీడీబీ ల్యాబ్ సహకారంతోనే పరికరాలు తీసుకువస్తున్నాం. స్వచ్ఛమైన ఆవు నెయ్యి తీసుకునే విధానంలో మార్పులు చేస్తున్నాం. దోషాల నివారణకు ఆగస్టు 15 నుంచి 17 వరకు పవిత్ర ఉత్సవాలు నిర్వహించాం. శ్రీవారి భక్తులు ఎలాంటి ఆందోళనకు గురి కావొద్దు” అని ఈవో విజ్ఞప్తి చేశారు.

## దళిత జర్నలిస్ట్ చైతన్య సదస్సు కరపత్రాలను ఆవిష్కరించిన ఆదం సంతోష్

ప్రతి దళిత జర్నలిస్ట్ హాజరై

చైతన్య సదస్సు ను జయప్రదం చేద్దాం.



హైదరాబాద్:(శుభోదయం న్యూస్ ): దళిత జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 27న రవీంద్రభారతిలో జరిగే దళిత జర్నలిస్టుల చైతన్య సభను ప్రతి దళిత జర్నలిస్టు హాజరై విజయవంతం చేయాలని, దళిత జర్నలిస్ట్ ల ఫోరం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్ చార్జి ఆదం సంతోష్ చేతుల మీదుగా, దళిత జర్నలిస్ట్ ఫోరం చైతన్య సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్ట్ ఫోరం గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్ మాట్లాడుతూ... దళిత జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మొదటి ప్రధాన కల్పించాలని, అక్రిడేషన్ కమిటీలో స్థానం కల్పించాలని, దళిత సీనియర్ జర్నలిస్టులకు నామినేట్ పోస్టులు కల్పించాలని వివిధ అంశాలపై సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రాజు, గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షులు బాబురావు, ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్ గ్రేటర్ కార్యవర్గ సభ్యులు సీనియర్ జర్నలిస్టులు రాములు, మహేందర్, రాయుడు, సాగర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్ట్ చైతన్య సదస్సు కరపత్రాలను ఆవిష్కరించిన పద్మారావు గౌడ్.


ప్రతి దళిత జర్నలిస్ట్ హాజరై

చైతన్య సదస్సు ను జయప్రదం చేద్దాం.



(శుభోదయం న్యూస్ ): దళిత జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 27న రవీంద్రభారతిలో జరిగే దళిత జర్నలిస్టుల చైతన్య సభను ప్రతి దళిత జర్నలిస్టు హాజరై విజయవంతం చేయాలని, దళిత జర్నలిస్ట్ ల ఫోరం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్ తెలిపారు. సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మరావు గౌడ్ చేతుల మీదుగా, దళిత జర్నలిస్ట్ ఫోరం చైతన్య సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్ట్ ఫోరం గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్ మాట్లాడుతూ... దళిత జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని, అక్రిడేషన్ కమిటీలో స్థానం కల్పించాలని, దళిత సీనియర్ జర్నలిస్టులకు నామినేట్ పోస్టులు కల్పించాలని వివిధ అంశాలపై సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రాజు, గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షులు బాబురావు, ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్ గ్రేటర్ కార్యవర్గ సభ్యులు సీనియర్ జర్నలిస్టులు రాములు, మహేందర్, రాయుడు, సాగర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ చీఫ్‌గా శుభాంకర్ సర్కార్.. అధిర్ రంజన్ ఎలా స్పందించారంటే?



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా శుభాంకర్ సర్కార్‌ను ఆ పార్టీ నియమించింది. గతంలో ఈశాన్య రాష్ట్రాలకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) కార్యదర్శిగా ఉన్న ఆయన ప్రస్తుత అధ్యక్షుడు అధిర్ రంజన్ చౌదరి స్థానాన్ని భర్తీ చేశారు. సర్కార్ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలోని ఆ పార్టీ శనివారం ప్రకటించింది. అలాగే అధిర్ రంజన్ చౌదరి సహకారాన్ని ప్రశంసించింది. బెంగాల్‌లో పార్టీని పునర్నిర్మించడం తన మొదటి ప్రాధాన్యత అని పార్టీ కొత్త చీఫ్ అన్నారు. కాగా, బెంగాల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా శుభాంకర్ సర్కార్‌ను పార్టీ నియమించడంపై అధిర్ రంజన్ చౌదరి ఆదివారం స్పందించారు. పార్టీ నిర్ణయంపై తనకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. ‘దీని గురించి నేను ఏమీ చెప్పదలచుకోలేదు. ఎవరైనా అధ్యక్షుడు కావచ్చు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడ్ని ఎన్నుకునే హక్కు పార్టీ హైకమాండ్‌కు ఉంది. పార్టీ అధ్యక్షుడ్ని హైకమాండ్ ఎంపిక చేస్తే సమస్య ఎందుకు వస్తుంది? నాకేమీ అభ్యంతరం లేదు’ అని అన్నారు. మరోవైపు 2024 లోక్‌సభ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అభ్యర్థి యూసుఫ్ పఠాన్ చేతిలో సొంత స్థానమైన బహరంపూర్‌లో అధిర్ రంజన్ ఓడిపోయారు. ఈ నేపథ్యంలో బెంగాల్ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతల నుంచి తనను తప్పించాలని పార్టీ అధిష్టానాన్ని ఆయన కోరారు.

## శ్రీలంక అధ్యక్షుడిగా అనుర కుమార దిసనాయకే



ఇంటర్నెట్ డెస్క్: శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో మార్క్సిస్ట్ నేత అనుర కుమార దిసనాయకే (55) విజయం సాధించారు. ఆదివారం చేపట్టిన ఓట్ల లెక్కింపులో దిసనాయకే అత్యధిక మెజార్టీ సాధించి అధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకున్నారు. మొత్తం పోలైన ఓట్లలో 42.31 శాతం ఓట్లు అనుర కుమార సాధించినట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. రెండోస్థానంలో ఉన్న విపక్షనేత సాజిత్ ప్రేమదాసకు 32.76శాతం ఓట్లు వచ్చాయి. ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే తొలి రౌండులోనే పోటీ నుంచి వైదొలిగారు. శ్రీలంక నూతన అధ్యక్షుడిగా అనుర కుమార దిసనాయకే ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు నేషనల్ పీపుల్స్ పవర్ పార్టీ వెల్లడించింది. శ్రీలంక అధ్యక్ష ఎన్నికల పోలింగ్ శనివారం జరగ్గా.. ఆదివారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. మొదట తొలి ప్రాధాన్యతా ఓట్లను లెక్కించినప్పటికీ... అందులో విజయానికి అవసరమైన 50 శాతానికి పైగా ఓట్లు ఏ అభ్యర్థికీ రాలేదు. దీంతో గెలుపును నిర్ధరించేందుకు రెండో రౌండ్ కౌంటింగ్ చేపట్టారు. ఇందులో మార్క్సిస్ట్ నేత కుమార దిసనాయకే విజయం సాధించారు.

# కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్లకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ(ఆదివారం) తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో తమ అభిమానులు ఉన్నారని. ఏం జరిగినా తమకు తెలుస్తుందని చెప్పారు తప్పకుండా అన్నీ బయటకు వస్తాయని , అన్నీ బయట పెడతామని కేటీఆర్ హెచ్చరించారు.

## రేవంత్ రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉండాలి..

ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. రేవంత్ రెడ్డి పదవిని లాక్కోడానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్, కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప ఉద్యోగాలు పోయినట్లే రేవంత్ కూడా తన ఉద్యోగం కోల్పోబోతున్నాడని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## సీఎం కుటుంబ సభ్యుల అవినీతిని తేలుస్తాం..

తన బావమరిదికి అక్రమంగా టెండర్లు కట్టబెట్టిన వ్యవహారం రేవంత్ మెడకు చుట్టుకుంటుందని కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తరచుగా చెబుతున్న ఫోర్త్ సిటీ కాదని.. ముచ్చర్ల ఫోర్ బ్రదర్స్ సిటీ అని ఆరోపించారు. పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపిన తమకు ఎక్కడ అవినీతి జరుగుతుందో తెలియదా? అని అన్నారు. కొడంగల్ లిఫ్ట్ కథ సహా.. సీఎం కుటుంబ సభ్యుల అవినీతిని తేలుస్తామని కేటీఆర్ అన్నారు. బావమరిది వ్యవహారంలో ఇరికిపోయానని సీఎంకు కూడా తెలుసునని అన్నారు. చట్టాలే కాదు.. చుట్టరికాలు కూడా ప్రభుత్వ పెద్దలకు తెలియనట్లుందని కేటీఆర్ విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే హైకోర్టు సీజే వద్దకు మంత్రి పొంగులేటి తనతో కలిసి రావాలని కేటీఆర్ సవాల్ విసిరారు.

# బెంగాల్ వరదలపై ప్రధానికి దీదీ రెండో లేఖ



కోల్‌కతా: తమ రాష్ట్రంలో సంభవించిన వరదలపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రధాని నరేంద్ర మోదీకి రెండో లేఖ రాశారు. రాష్ట్రంలో 50లక్షల మంది ప్రజలు వరదల బారిన పడి తీవ్రంగా నష్టపోయారన్నారు. వెంటనే కేంద్రం నిధులు మంజూరు చేయాలని ఆమె ఈ లేఖలో కోరారు. తమ ప్రభుత్వ అనుమతి లేకుండా దామోదర్ వ్యాలీ కార్పోరేషన్ రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేయడంతో అనేక జిల్లాలు నీట మునిగాయని పేర్కొన్నారు. ప్రధానికి రాసిన తొలి లేఖపై కేంద్ర జలశక్తి మంత్రి సి ఆర్ పాటిల్ స్పందిస్తూ.. డీవీసీ రిజర్వాయర్ల నుంచి నీటి విడుదలపై ప్రతి దశలోనూ రాష్ట్ర అధికారులకు తగిన సమాచారం ఇచ్చామని వివరణ ఇచ్చారు. దీనిపై బెనర్జీ స్పందిస్తూ..."డీవీసీ డ్యామ్‌ల నుంచి నీటి విడుదల అనేది దామోదర్ వ్యాలీ రిజర్వాయర్ రెగ్యులేషన్ కమిటీ అనుమతి, సహకారంతో జరుగుతుంది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రతినిధులతో కూడా సంప్రదించాల్సి ఉంటుంది. అయితే.. అలా జరగలేదు. అన్ని కీలక నిర్ణయాలను కేంద్ర జల కమిషన్ ప్రతినిధులు, జలశక్తి మంత్రిత్వశాఖ, కేంద్రం ఎటువంటి సంప్రదింపులు జరపకుండా ఏకపక్షంగా తీసుకున్నారు" అని ఆరోపించారు. కొన్ని సందర్భాల్లో రాష్ట్రప్రభుత్వానికి ఎటువంటి నోటీసులు లేకుండా నీటిని విడుదల చేశారని మమతా తప్పుపట్టారు. రాష్ట్ర అభిప్రాయాలను కనీసం గౌరవించలేదన్నారు. ఇక రిజర్వాయర్ల నుంచి నీటిని తొమ్మిది గంటల పాటు ఏకధాటిగా విడుదల చేయడానికి ముందు స్వల్ప వ్యవధిలో సమాచారం ఇచ్చారన్నారు. ఆ కొద్దిసేపట్లో అత్యవసర సహాయక చర్యలు తీసుకోవడం సాధ్యం కాదన్నారు.

# ఎన్నికల హామీలన్నీ కచ్చితంగా నెరవేరుస్తాం..



**అమరావతి,:** కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలన చాలా బాగుందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తెనాలిలో మాట్లాడుతూ.. ప్రజలు ఏం కోరుకున్నారో అలాంటి పాలన అందించగలిగామన్నారు. అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌కు తోడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నూతన ఆలోచనతో, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం నడుస్తుందన్నారు. తెనాలిలో 100 రోజుల్లో గంజాయిని అరికట్టగలిగామన్నారు. ఇప్పటికే 80శాతం గంజాయిని నిర్మూలించామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు పరిష్కారం కోసం, త్వరలోనే వాట్సాప్ నెంబర్‌ను ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

## 'ఇప్పటికీ అర్థం కాలేదంటే..' హెజ్‌బొల్లాకు నెతన్యాహు హెచ్చరిక!



ఇంటర్నెట్ డెస్క్: ఇటీవలి కాలంలో హెజ్‌బొల్లాను ఊహించని విధంగా దెబ్బకొట్టామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. ఈ సందేశాన్ని హెజ్‌బొల్లా ఇప్పటికీ అర్థం చేసుకోకపోతే.. త్వరలోనే అర్థం చేసుకుంటుందన్నారు. రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటుందని హెచ్చరించారు. ఉత్తర ఇజ్రాయెల్‌లో దాడులు జరుపుతున్న హెజ్‌బొల్లాపై.. నెతన్యాహు సైన్యం కూడా దీటుగా ప్రతిస్పందిస్తోంది. దక్షిణ లెబనాన్‌లో యుద్ధవిమానాలతో తీవ్ర దాడులు చేసింది. శనివారం ఒక్కరోజే 290 లక్ష్యాలపై దాడులు చేసినట్లు ఐడీఎఫ్ పేర్కొంది. ఈక్రమంలో ఏకంగా 16 మంది అగ్రశేణి కమాండర్లను హెజ్‌బొల్లా కోల్పోయింది. ఇలా ఇజ్రాయెల్–లెబనాన్ మధ్య ఆదివారం కూడా భీకర దాడులు కొనసాగాయి. మొత్తంగా ఇజ్రాయెల్ దాడుల్లో 39 మంది చనిపోగా.. 3వేల మంది గాయాలపాలైనట్లు అంచనా.

## సీఎల్పీ భేటీ.. హాజరైన అరెకపూడి గాంధీ, దానం, ప్రకాశ్‌గౌడ్, కడియం




హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్ష(సీఎల్పీ) సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం సాయంత్రం జరిగింది. మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానించనున్నారు. రాష్ట్ర రాజకీయాలు, బీసీ కులగణన, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించనున్నట్టు తెలుస్తోంది. నూతన పీసీసీ అధ్యక్షుడిని నియమించినప్పుడు సీఎల్పీ సమావేశం నిర్వహించడం ఆనవాయితీ. ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్‌లో చేరిన పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీ, దానం నాగేందర్, ప్రకాశ్‌గౌడ్, కడియం శ్రీహరి తదితరులు హాజరయ్యారు.

# గణపతి బప్పా ఏందయా..!



గణపతి బప్పా వచ్చాడు పోయాడు. అందరికీ సందడి, సందడి. కొందరికేమో వ్యాపారం, ఇంకొందరికి రాజకీయం. ఏమైతేనేం అందరి కోర్కెలూ తీర్చిపోయాడని చాలామంది అనుకుంటున్నారు. ఆ కోర్కెలు ఏమిటన్నవి ఎవరికి వాళ్ళకు తెలుసు. సర్వ మతాల మధ్య సఖ్యత కోసం లోకమాన్యుడు మొదలు పెట్టిన ఈ గణపతి ఉత్సవాలు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ప్రారంభించారు. తరువాత అవి వివిధ రకాలుగా మారిపోయి ప్రస్తుత రూపాన్ని సంతరించుకున్నాయని కొందరంటే ఈ విధంగా అఘోరించాయని ఇంకొందరనొచ్చు. పదాలు వేరే కాని అర్థం ఒకటేనని గమనించాలి మనం. రాజకీయాల్లోలా కాకుండా జమిలిగా చేసే ఈ ఉత్సవాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటారు. ఒక తలపై రూమి టోపి, ఒక తలపై గాంధి టోపి, క్యా భాయ్ అని అంటాడొకడు, ఏమోయని అంటాడొకడు అని సినారె ఎప్పుడో రాశారు. మతాలు, భాషలు వేరైనా మనమంతా భాయీ భాయీ అన్నాడు. ఈ భాయీల మధ్య చిచ్చు పెట్టేవారు కొందరైతే అన్న రామారావు లాంటి వాళ్ళు ఇంకా కొంతమంది అభ్యుదయవాదులు వారి మధ్య స్నేహాన్ని పెంచారు. విమోచన దినమా, స్వాతంత్ర్యదినమా అని పోట్లాడుకునే సమయంలోనే ఈ వినాయకచవితి వస్తుంటుంది. వినాయక నిమజ్జనానికి ఎవరికిష్టమైన పేరు వాళ్ళు పెట్టలేదని ఒక్కోసారి ఆనందపడుతుంటారు కొందరు. లేదంటే పాపాలను విమోచన చేస్తాడని కొందరు, లేదూ పాపాత్ముల నుండి స్వేచ్ఛ తెస్తాడని కొందరు ఇలా ఎవరికి అవసరమైనది వాళ్ళు చెప్పొచ్చు. అసలు నల్లగొండ నుండి బయలుదేరిన అరుణవీరుల వల్ల తెలంగాణ విముక్తి పొందిందని, అదే పోరాట స్ఫూర్తిని కలిగించిన అంశమని ఈ ఇద్దరూ చెప్పరు. జంట నగరాల్లో ప్రజలు సఖ్యతగా ఉన్నారంటే సెక్యులర్ శక్తులన్నింటి పాత్ర ఉందని గమనించాలి. ఇక పంచ భూతాల గురించీ తెలుసుకోవాలి మనం. అంటే ఐదు భూతాలు అని అనుకునేరు. గాలి, నీరు, భూమి, ఆకాశం, అగ్ని ఇవన్నమాట లెక్క ప్రకారం. ఎవరి లెక్క అంటే దానికి పెద్ద స్టోరీ ఉంది. అందుకే ఆ ఐదు భూతాలు ఏమిటి అనే వరకే మన పని. విషయానికొస్తే ఈ పంచ భూతాలను కొన్ని భూతాలు గణపతి బప్పా పేరు పెట్టుకొని కాలుష్యం చేస్తున్నారు. పేల్చే టపాకాయలు గాలి లోకి కాలుష్యాన్ని వెదజల్లడమే కాదు. గాలి ద్వారా పోయి చెవులను పాడు చేస్తున్నాయి. డిజె శబ్దాల గురించి చెప్పే పనే లేదు. ఈ శబ్ద కాలుష్యం చెవులనే కాదు మెదడును కూడా చెడగొడుతుందని శాస్త్రవేత్తలు, వైద్యులు చెబుతూనే ఉన్నారు. ఎవరు వింటారు వాళ్ళ మాటలు చెప్పండి? నీరు రకరకాల రూపాల్లో దర్శనమిస్తుంది ఈ వినాయక నిమజ్జనాల సందర్భంగా. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఇతర రసాయనాలు, రంగులు కలిపి తయారు చేసిన బొమ్మలు నీటిని ప్రమాదంలో పడేస్తున్నాయి. దీనివల్ల నీటిలో కాలుష్యం పెరిగి అది భూమిలోకి ఇంకిపోవడమే కాకుండా గాలిలో కూడా మార్పులు తెస్తుంది. ఎండలో వచ్చిన మినరల్ వాటర్ బాటిళ్ళు, కూల్ డ్రింకు సీసాలు నీటినే కాదు గాలిని, భూమిని, ఆకాశాన్ని చివరికి మనుషుల ఆరోగ్యాల్ని పాడు చేస్తున్నాయి. ఇక యువతకు మందుబాటిళ్ళు ఇస్తున్నారు కదా. వాటిలోనూ నీళ్ళే కదా, ఇంకో రూపంలో. ఇక చెత్తను ఎక్కడికో తీసుకుపోయి పారేసే బదులు, కాల్చేస్తే సులభం కదాని ఆ పని చేస్తున్నారు కొందరు. ఆ విధంగా అగ్నిని వాడి చేస్తున్న కాలుష్యం ఆకాశానికి చేరి అక్కడ ఓజోన్ పొరను దెబ్బ తీస్తుంది. ఊరకే ఎండలు, కుండపోత వర్షాలు, క్లౌడ్ బర్స్టింగులు, వరదలు ఇలాంటి వాటి వెనుక మానవుడు చేస్తున్న కాలుష్యం మనం చూడొచ్చు. సంబురాలు చేసుకునే ప్రతి విషయాన్నీ చేసుకోవాల్సిందే. తప్పు లేదు. ఆ సంబురాల్లో జనం కావాలి, జనం రావాలంటే మొదట వారు ఆరోగ్యంగా ఉండాలి. భక్తి పారవశ్యంలో పంచభూతాల మీద భక్తిని కూడా చాటాలి. పొద్దున లేచినప్పటి నుండీ పంచభూతాలను పూజించేవాళ్ళు ఇంత ముఖ్యమైన విషయాన్ని ఎలా మరచిపోయారో అర్థం కాదు. నిజంగా తమ చుట్టూ ఇంతగా నష్టం జరుగుతున్నట్టు నాయకులందరికీ తెలుసు కాని వినాయకుడికి తెలియదు. తెలిసే అవకాశమూ లేదు. పర్యావరణ ప్రేమికులకు తెలిసినా వాళ్ళ మాట వింటున్నట్టు నటిస్తారే కాని ఎవ్వరూ వినరు. అందుకే గణపతి బప్పా ఇది ఏందయా అని అడగాలనుంది.

# అంతరిక్ష పరిశోధనకు భారీ ప్రోత్సాహం



కేంద్ర కేబినెట్ గగన్‌యాన్, చంద్రయాన్ మిషన్ల విస్తరణకు అత్యధికంగా నిధులు కేటాయిస్తూ ఆమోదించడం భారత అంతరిక్ష పరిశోధనలో ఒక ముందడుగు. రూ. 2,104 కోట్లతో చేపట్టే చంద్రయాన్ 4 ద్వారా 2040 నాటికి చంద్రుని పైకి భారతీయ వ్యోమగాములను పంపించి అక్కడి మట్టిని, శిలలను పరిశోధన కోసం భూమిపైకి తీసుకురావాలన్నదే ఈ మిషన్ లక్ష్యం. భూమి దిగువ కక్షలో 30 టన్నుల పేలోడ్‌లను ఉంచేలా 'తదుపరి తరం లాంచ్ వెహికల్ (ఎన్‌జిఎల్‌వి) 'సూర్య' అభివృద్ధికి రూ. 8,240 కోట్లు ప్రత్యేకంగా కేటాయిస్తున్నారు. ఇస్రో లాంచ్ వెహికల్ మార్క్ 3 కంటే మూడు రెట్లు అధికంగా పేలోడ్‌ను ఇది మోసుకెళ్లగలదు. మార్క్3 తో పోలిస్తే ఖర్చు మాత్రం కేవలం 50 శాతమే పెరుగుతుంది. ఇదే విధంగా వీనస్ ఆర్బిటర్ మిషన్ ద్వారా శుక్రగ్రహాన్ని అధ్యయనం చేయనున్నారు. దీని కోసం రూ. 1,236 కోట్లు కేటాయించారు. చంద్రయాన్4 మిషన్‌కు పూర్తిగా దేశీయంగా అభివృద్ధి చేసిన టెక్నాలజీనే ఉపయోగిస్తారు. చంద్రయాన్ 3 ప్రయోగం విజయవంతం కావడంతో చంద్రయాన్ 4ను ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. అంతరిక్షంలో సొంతంగా 'భారతీయ అంతరిక్ష కేంద్రం' నిర్మించుకోవాలన్న ఆసక్తిని చూపిస్తోంది. గగన్‌యాన్‌లో భాగంగా 2028 డిసెంబర్ నాటికి ఎనిమిది మిషన్లు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం గా పెట్టుకుంది. గగన్‌యాన్‌కు రూ. 20,193 కోట్లు కేటాయించింది. ఈ కార్యక్రమం విస్తరణ కోసం అదనంగా రూ. 11,170 కోట్లు కేటాయించింది. ఇంత ప్రాధాన్యం ఇవ్వడం భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో ఇదే మొదటిసారి. అంతరిక్ష పరిశోధనలో మన దేశం అనేక విజయాలు సాధించగలిగింది. ఒకేసారి అనేక ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టిన ఘనతను కూడా సాధించింది. మొట్టమొదటి ఉపగ్రహం ఆర్యభట్ట నిర్మాణం నుంచి ఎన్నో ఉపగ్రహాలను రూపొందించింది. 2014 లో మంగళయాన్ ద్వారా కుజ కక్షలోకి ఉపగ్రహాన్ని పంపించగలిగింది. 2016 లో సెప్టెంబర్‌లో ఒకే రాకెట్ ద్వారా అనేక ఉపగ్రహాలను రెండు వేర్వేరు కక్షల్లో ప్రవేశపెట్టింది. 2017లో ఒకే యాత్రలో 104 ఉపగ్రహాలను భారత్ అంతరిక్షంలోకి ప్రవేశపెట్టగలిగింది. ఈ విధంగా చేసిన మొట్టమొదటి ఆసియా దేశంగా ఖ్యాతి సాధించింది. 2008 అక్టోబర్ 22న ప్రయోగించిన చంద్రయాన్ 1 చంద్రుడి ఉపరితలానికి 100 కిలోమీటర్ల దూరంలోని ఆ గ్రహ కక్షలో పరిభ్రమిస్తూ చేపట్టిన పరిశోధనలో చంద్రునిపై నీరు ఉన్నట్టు వెల్లడించింది. అయితే రెండేళ్ల పాటు చంద్రభ్రమణం చేయడానికి ఆ యాత్ర సంకల్పించినప్పటికీ, ఆ వ్యోమనౌకతో భూమికి సంబంధాలు తెగిపోవడంతో ఏడాదికే దాని చరిత్ర ముగిసిపోయింది. 2019 జులై 22 న చంద్రయాన్ 2 చంద్రుని పైకి దూసుకు వెళ్లినా పాక్షికంగా విఫలమైంది. ఆ ఏడాది సెప్టెంబరు 7 న చంద్రుడిపైకి దిగే సమయంలో దాని ల్యాండర్ భూమితో సంబంధాలను కోల్పోయింది. అయితే చంద్రయాన్ 3 మాత్రం విజయవంతమై దీనిని సాధించిన నాల్గవ దేశంగా భారత్ విశేష ఖ్యాతిని సాధించుకుంది. భారత్ కన్నా ముందు అమెరికా, రష్యాలు చంద్రుడి మీదకు విజయవంతంగా వెళ్లగలిగాయి. మొట్టమొదటిసారిగా అమెరికా నుంచి నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ 1969లో చంద్రుడిపై కాలు మోపగలిగారు. చంద్రుని ఉపరితలంపై కొన్ని గంటలు ఆయన నడవగలిగారు. ఆయనే కాకుండా మరికొంతమంది అమెరికన్ వ్యోమగాములు చంద్రుడిపై వెళ్లగలిగారు. చైనా, రష్యాలు భారీగా వెచ్చించి చంద్రయాత్రలను చేపట్టగా, భారత్ మాత్రం పరిమిత వ్యయంతోనే చంద్రయాన్ 3 యాత్రను విజయవంతం చేయడం ప్రత్యేకించి చెప్పుకోదగిన విశేషం. ఎంతో పటిష్టంగా నిర్మించిన ఎల్‌వీఎం 3 ఎం4 రాకెట్ చంద్రయాన్ 3 ని భూకక్షలో విజయవంతంగా చేర్చగలిగింది. చిమ్మచీకటిలో ఉండే చంద్రగ్రహ దక్షిణ ధ్రువంలోని ప్రత్యేక లక్షణాలపై పరిశోధనలు చేపట్టింది. ఇదే స్ఫూర్తితో ఇప్పుడు చంద్రయాన్ 4 మిషన్‌కు ఇస్రో సన్నాహాలు చేస్తోంది. చంద్రుడిపై అత్యంత విలువైన ఖనిజ వనరులు ఉన్నాయని అమెరికా, చైనా దేశాలు చెబుతున్నాయి. చంద్రుని అవతలి వైపు పరిశోధనలు సజావుగా చేపట్టిన చైనా 2030 నాటికి మనుషులతో కూడిన అంతరిక్ష నౌకను చంద్రుడిపైకి పంపిస్తానని ప్రకటించింది. భారత్ దేశం కూడా అంతరిక్ష పరిశోధనల్లో తన సామర్థ్యాలు ఏమాత్రం తక్కువ కావని ఇస్రో అనేక సార్లు నిరూపించింది. ఇప్పుడు చంద్రయాన్ 4 విజయవంతమైతే ప్రపంచ అంతరిక్ష పరిశోధనల దేశాల సరసన భారత్ నిలబడగలుగుతుంది. అందుకనే ఈసారి కేంద్ర ప్రభుత్వం అంతరిక్ష పరిశోధనలకు భారీగా నిధులు కేటాయించింది. నిధులు కేటాయించడమే కాదు కొన్ని లక్షాలను నిర్దేశించింది. స్వయం సామర్థంతో ఈ మిషన్లు చేపట్టడం మన దేశానికి గర్వకారణం.

# 'వికసిత్' లక్ష్యానికి విద్వేషాల తూట్లు



వికసిత్ భారత్‌ను 2047 నాటికి సాధించగలమని మోడీ ప్రభుత్వం చెబుతోంది.ఈ నేపథ్యంలో అన్ని వర్గాల సామాజిక సంస్కృతులను, వారి జీవన వ్యవహారాలను సమానంగా ఆదరించకపోతే వికసిత్ భారత్ లక్ష్యానికి చేరుకోవడం ఎలా సాధ్యం అన్నదే ప్రశ్న. మాల్స్, మల్టీప్లెక్స్‌లు, ఆకాశహర్మ్యాలు, నేషనల్ హైవేలు, వందే భారత్‌లు ఇవేనా వికసిత్ భారత్ అంటే.. వీటి నుంచి సాధించిన జిడిపియేనా వికసిత్ భారత్ అంటే!.. దేశంలోని అన్ని కులాలను, మతాలను కలుపుకునే సమానత్వ సోదరత్వ భావాలను పాదుకొలిపిననాడే వికసిత్ భారత్ లక్ష్యం వికసిస్తుంది. కానీ దేశంలో వర్గాలవారీగా, కులమతాల వారీగా విద్వేషాలు, హింసాత్మక సంఘటనలు గత కొన్నేళ్లుగా పెచ్చరిల్లుతున్నాయి. వీటిని ప్రభుత్వాలు ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాలు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నాయి. గోరక్షణ పేరుతో కొంతమంది దుండగులు హింసాత్మక దాడులకు పాల్పడుతున్నా బాధితులకు న్యాయం సరిగ్గా జరగడం లేదు. గత నెల మహారాష్ట్రలో రైలులో వెళ్తున్న అష్రఫ్ అలీ సయ్యద్ హుస్సేన్‌ను బీఫ్ (గొడ్డు మాంసం) తీసుకెళ్తున్నాడని ఒక గుంపు విపరీతంగా దాడిచేసింది. మరో కేసులో పశ్చిమ బెంగాల్‌కు చెందిన 22 ఏళ్ల సబీర్ మాలిక్ గోమాంసం విక్రయిస్తున్నాడని హర్యానాలోని చరీ?దాద్రి జిల్లాలో గోరక్షకులు దాడిచేశారు. అదే కారణంతో హర్యానాలోని జాతీయ రహదారిపై 19 ఏళ్ల ఆర్యన్ మిశ్రాను ముస్లింగా, పశువుల దొంగ గా అనుమానించి గోరక్షకులు కాల్చిచంపారు. ఈ కేసులో హర్యానా పోలీస్‌లు ఐదుగురిని అరెస్టు చేసినప్పటికీ పొరపాటున తాము అరెస్టు చేశామని చెప్పివారిని విడిచిపెట్టారు. ఉత్తరప్రదేశ్ లోని అమ్రోహాలో ఒక విద్యార్థి నాన్‌వెజిటేరియన్ బిర్యానీ తెచ్చుకున్నాడని ఆ స్కూలు ప్రిన్సిపాల్ ఆ విద్యార్థికి శిక్ష విధించాడు. బాధితుడైన విద్యార్థి తల్లి తన కుమారుడిని చితకబాది గదిలో మూడు నాలుగు గంటలు బంధించి చివరకు విడిచిపెట్టారని ఆరోపించింది. కానీ దీనికి తగిన సాక్ష్యాధారాలు లేవని పోలీస్‌లు చేతులు దులుపుకున్నారు. 2016లో పశువుల కాపరులైన ఇద్దరు ముస్లింలను మార్కెట్‌కు పశువులను తీసుకెళ్తుండగా హింసించి చంపారు.వీరిలో ఒక కుర్రాడు జార?ండ్‌లోని లతేహార్ జిల్లా మారుమూల గ్రామస్థుడు. హర్యానాలో చార్కిదాద్రి జిల్లాలో వలస కార్మికుడు సబీర్ మాలిక్‌ను చచ్చేంతవరకు హింసించారన్న ఆరోపణపై పోలీస్‌లు ఐదుగురిని అరెస్టుచేశారు. ఒడిశాలోని ఒక కాలేజీ హాస్టల్‌లో బీఫ్ వండారని ఏడుగురు విద్యార్థులను ప్రిన్సిపాల్ హాస్టల్ నుంచి బహిష్కరించారు. ఇలాంటి దారుణాలు వికసిత్ భారత్ లక్ష్యం గల భారత్‌లో కొనసాగుతుండడం శోచనీయం. హిందువులు గోవులను ఆరాధిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. గోవధను గోమాంస క్రయవిక్రయాలను చాలా రాష్ట్రాలు నిషేధించాయి కూడా. కానీ గోరక్షణ పేరుతో హత్యలకు పాల్పడడమే ఘోరాతిఘోరమైన నేరం. గోవులను రక్షిస్తున్నామని చెప్పి హత్యలను సాధారణం చేసిన దేశం.. ప్రజాస్వామ్యం అన్న నినాదాన్ని ఎలా ఇవ్వగలుగుతుంది? గోరక్షణ పేరుతో సాటి మనిషిని హతమార్చడం హిందుత్వకు వ్యతిరేకమని సాక్షాత్తు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధినేత మోహన్ భగవత్ ఒకసారి ప్రస్తావించడం గమనార్హం. 201017 మధ్యకాలంలో దేశంలో గోరక్షక దళాలు 63 సార్లు హింసాత్మక దాడులకు పాల్పడ్డాయని రాయిటర్స్ సంస్థ నివేదిక వెల్లడించింది. ఈ దాడుల్లో సగం బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే జరిగాయి.కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటి ఏడేళ్లలోనే జరిగిన గోదాడుల్లో మృతి చెందిన 28 మందిలో 24 మంది ముస్లింలేనన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడుల్లో సగానికి సగం కేవలం వదంతుల పైనే జరిగాయని తేలింది. ఏ సమాజం లేదా ఏ ప్రజల ఆహారంలోనైనా వారి ఎంపికను ఏ విధంగా ద్వేషిస్తాం? ఆహారం అన్నది వ్యక్తిగతమైన అవకాశం. జనాభాలో 90 శాతానికి పైగా ముస్లింలే ఉన్న లక్షద్వీప్‌లో జంతువధను నిషేధించడం ఆ వర్గం ఆహారాన్ని లక్ష్యంగా చేసుకొని తీసుకున్న చర్య కాదా? ఇండోనేషియా, మలేషియాలను ఉదాహరణగా తీసుకుందాం. ఆగ్నేయాసియాలోని ఈ రెండు దేశాల్లో ముస్లింల జనాభాయే మెజారిటీ సంఖ్యలో ఉంటారు. ముస్లింలు సంప్రదాయంగా పోర్క్‌ను తీసుకోరని ప్రతివారికీ తెలుసు. అక్కడ పోర్కును తినవద్దని మైనార్టీలనుగాని, టూరిస్టులనుగాని ఎవరూ అడ్డగించరు. రెస్టారెంట్లలో పోర్క్‌పై ప్రకటనలు ఉన్నా ఎవరూ నిరోధించరు. నేషనల్ హెల్త్ అండ్ ఫ్యామిలీ సర్వే ప్రకారం 2019లో 47% మంది భారతీయులు వారానికి ఒకసారి మాంసాహారం తీసుకుంటారని బయటపడగా, ఇప్పుడు 57% మంది మాంసాహారం తీసుకుంటారని తేలింది. మరి మాంసాహారం తినవద్దని హిందువులమైన మనం శాసించగలమా ?